
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 17, నవంబర్ 2025 | 16 పేజీలు




2 లో..

## వైకల్యం అడ్డుగా ఉందని.. అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

### బాలుని పరిస్థితి విషమం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

నగరంలోని వావిలాలపల్లి లో శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మైనర్ బాలిక మృతి చెందగా ఒక బాలుడు అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్నాడు.



# అందరి చూపు కేబినేట్.. భేటీ పైనే..!

- స్థానిక ఎన్ని "కల" నిరీక్షణకు తెరపడేనా?
- స్థానిక పోరుకు రెడీగా ఉన్నా కేడర్ జూబ్లీ విజయంతో కాంగ్రెస్ లో రెట్టింపైన జోష్!
- మొదట పంచాయతీ ఎన్నికలకే ప్రభుత్వం మొగ్గు ?
- ఎన్నికలకు గ్రీన్ సిగ్నలా ? మళ్ళీ రెడ్ సిగ్నలా?

2 లో..

**మల్యాల , ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడంతో , ఇక గల్లీ పోరు పై గురి పెట్టింది!, రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు బీసీల 42!! రిజర్వేషన్లు అంశం, ఎన్నికల నిర్వహణపై వివాదాస్పదగామారి, ఒకవైపు ఈసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, మొదటిరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించగానే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడింది, ఈలోగా జూబ్లీహిల్స్ ఎన్నికలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టి సక్సెస్ కావడం జరిగింది, అదే స్ఫూర్తితో పట్నం విక్టరీ నీ పల్లె వరకు కొనసాగించడానికి ఇదే మంచి తరుణమని ప్రభుత్వం భావిస్తోంది,

ఈ మేరకు స్థానిక ఎన్నికల పోరు పై ఈనెల 17న జరిగే రాష్ట్ర కేబినెట్ భేటీలో స్పష్టత ఇస్తామని కూడా ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి సాంకేతాలు ఇచ్చారు, దీంతో ఈరోజు జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారో నని ఇటు కాంగ్రెస్ పార్టీ అటు ప్రతిపక్షాలు, ఆశావాహులు ఎదురుచూస్తున్నారు, భేటీ అనంతరం ఏ విధమైన ప్రకటన వెలువడుతుందోనని ఆసక్తిగా ఎదుర చూస్తూ,



# గుట్ట మట్టి.. గుటుక్కు!

- సుద్దాలరామన్నపేటల మధ్య తవ్వకాలు
- అనుమతులు లేకున్నా వారం రోజులగా చదును
- ఇటుక కోసం అక్రమ తవ్వకాలపై చర్యలేవి
- ఇటుక తయారీ వ్యాపారుల అక్రమ దందా



2 లో..

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :** సొంత భూమిలోనే తట్టేడు మట్టి తీయాలంటే అనుమతుల పేరిట హడావిడి చేసే అధికారులు, ఏకంగా ప్రకృతి వనరైనా గుట్టను కొల్లాగొట్టి, ఇటుక తయారీకి మట్టి తరలిస్తున్న అటువైపు కన్నెత్తి చూసేవారే కరువైయ్యారు. గత వారం రోజులు అక్రమంగా మట్టిని గుట్ట నుంచి తీస్తున్నా, అడ్డుకునే అధికారులు పట్టించుకోక పోవడం పై పలు అనుమానాలకు తావిస్తుంది.



ACM सोड़ी गंगी
किस्टाराम एरिया कमेटी



ACM माड़वी देवा
कोंटा एरिया कमेटी



ACM पोड़ियम गंगी
कोंटा एरिया कमेटी

# ఛత్తీస్‌ఘడ్ సుకుమా జిల్లాలో ఎన్‌కౌంటర్

### ఇద్దరు దళకమాండర్‌లతో పాటు ముగ్గురి మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2014 జనవరి నుండి ఆపరేషన్ ఖగార్ పేరిట నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో దండకార్యాలను జల్లెడ పడుతుండడంతో 23 మాసాలుగా ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ మృతి చెందగా సుమారు 300 మంది ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర,

## అందరి చూపు కేబినెట్ భేటీ పైనే,,,!

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల బరిలోకి కోసం ఏ విధంగా సన్నద్ధం కావాలోనని ఇప్పటినుండే ప్రయత్నాలు మొదలు పెట్టారు,,కాగా, కాంగ్రెస్ శ్రేణుల్లో మాత్రం మరింత జోష్ పెరిగింది, నిన్న మొన్నటి వరకు పల్లె పోరు జరుగుతుందని ఓటర్లను కలిసి మధ్యలోనే జారిపడ్డ ఆశావా హులకు మరోసారి సప్లిమెంటరీగా ఈ అవకాశం కలిసొస్తుందని పలువురు భావిస్తున్నారు, ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల ప్రచారా నికి అనేకమంది స్థానిక లీడర్లు కూడా అక్కడకు వెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు, ఈ క్రమంలో పార్టీ అభ్యర్థి కూడా విజయం సాధిం చడం, ఈ విజయం వెనుక పార్టీ కార్యకర్తల కృషి ఎంత ఉందని సీఎం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ ఆశావాహులకు ఆనందంతో పాటు మరింత బలం చేకూరగా, రాబోయే స్థానిక ఎన్నికలకు తమకు పార్టీ బలం బలంగా నిలుస్తుందని కూడా పార్టీ లోని ఆశావాహులు ఆశిస్తున్నారు, మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం కూడా మొన్నటి ఫలితాల అనంతరం జూబ్లీ ఎన్నికల విక్టరీని కొనసాగిస్తూ, ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామెతల పట్నం గెలుపు పల్లెదాక తీసుకెళ్లడానికి ఇదే మంచి తరుణమని, పల్లె ప్రజా క్షేత్రానికి ఇదే అదునైన సమయం వచ్చిందని ఎట్టి పరిస్థితుల్లో ఈ హవాను వదులుకోవద్దని,పల్లె పోరు లో ప్రజా క్షేత్రానికి పార్టీ చేపట్టిన పథకాలు అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధించడానికి సమయం ఆసన్నమైం దని భావిస్తున్నారు, ఇప్పటికే పంచాయతీ అటు పరిషత్ ఎన్నికలు లేక స్పెషల్ ఆఫీసర్ పాలనలో అభివృద్ధి కుంటుపడుతుందని వెంటనే ఎన్ని కలను జరపాలన్న ఆలోచన ఉన్నట్టు తెలిసింది, దీనివల్ల పల్లెల్లో పార్టీ బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ఎన్నికల నిర్వహణకు స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది, అంతే కాకుండా ఈ హవా ప్రతిపక్షాల ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు రామబాణంలా ఉంటుందని కూడా వారు యోచిస్తున్నట్లు తెలిసింది, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు పై మరింత ఫోకస్ పెట్టి ఓటర్లను చైతన్య పరచడం, ఇదే సమయంలో కష్టపడ్డ కార్య కర్తలను గ్రామస్థాయి అభిప్రాయాల తోనే అభ్య ర్థులను గుర్తించి ఎన్నికల పోరులోకి దిగాలని కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుండగా, జూబ్లీ ఎన్నికల్లో నైతికంగా బిఆర్ఎస్ పార్టీ గెలిచిందని, పార్టీ క్యాడర్ బాగా పనిచేస్తుందని, కార్యకర్తల బలం ఎంతో ఉందని ఎవరికి భయపడలేదని స్థానిక ఎన్నికల్లో బలంగా బలమైన వారిని రంగంలో దింపాలని భావిస్తున్నట్లు తెలిసింది, ఎన్నికల్లో ఎక్కడ తప్పటడుగులు వేయకుండా పార్టీ అభ్యర్థి విజయానికి గట్టి ప్రయత్నాలు సాగించేందుకు వీలుగా అభ్యర్థుల ఎంపికకు సన్నాహక సమావేశాలపై ఆ పార్టీ దృష్టి సారించినట్లు సమాచారం,ఏది ఏమైనా, పల్లె పోరు పై నేడు జరిగే రాష్ట్ర కేబినెట్ భేటీలో ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో నని సర్వత్ర ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు,,



## ఎస్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వేటర్లు తక్షణమే పంపిణీ చేయాలి

### సభ్యత్వ నమోదులో పాల్గొన్న కుమ్మరి రాజు

మహాదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త

మహాదేవ పూర్ మండలంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్టీ హాస్టల్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడారు. మండలంలోని హాస్టల్ విద్యార్థులకు తక్షణమే రగ్గులు, దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయాలని అన్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉన్నందు వల్ల ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు హాట్ వాటర్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని, దాంతో పాటు హాస్టల్ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఉన్నటువంటి బాలికల, బాలుర హాస్టల్స్ లో ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో ఏవైతే రగ్గులు దుప్పట్లు స్వెటర్లు, హాస్టల్ విద్యార్థులకు తక్షణమే పంపిణీ చేయాలని వారు కోరారు.

## గుట్ట మట్టి.. గుటుక్కు!

(మొదటి పేజీ తరువాయి..)

కోనరావుపేట మండలం సుద్దాలరామన్న పేట గ్రామాల మధ్య ఇటుక తయారీ బట్టీలు ఏర్పాటు చేశారు. ఇటుక తయారీకి సమీపంలో ఉన్న గుట్టను చదును చేసి, ఇటుక తయారీ కోసం మట్టిని తరలించి, కుప్పలుగా పోసి, నిల్వ చేశారు. సహజసిద్ధంగా ఏర్పడిన గుట్టను తవ్వి, ఇటుక తయారీని చేయడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ గుట్ట రామన్నపేటకు చెందిన వ్యక్తికి పట్టా ఉందని నిర్వాహకులు చెప్పడం విశేషం. కాగా పట్టా ఉన్నప్పటికీ, ప్రకృతి వనరులు కొల్లగొట్టే హక్కు లేదని, కేవలం పట్టాకు మాత్రమే ఉండగా, దానిని ధ్వంసం చేసే హక్కు మాత్రం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టా ఉండి, సొంత భూమి లో మట్టి తీసేందుకు రెవెన్యూ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇటుక వ్యాపారులు మాత్రం నిబంధనలకు తూట్లు పొడిచి అక్రమంగా మట్టి తరలిస్తుంన్నారు.రెండు గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన బట్టీలతో పొల్యూషన్ ఇబ్బందులు వస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళ వేములవాడ నుంచి మండలం లోని పలు గ్రామాలకు టిప్పర్ ల్లో మట్టిని తరలిస్తున్నారు. ఇప్పటి వరకు మట్టిని తరలిస్తున్న టిప్పర్లను అధికారులు పట్టుకోలేదని చెబుతున్నారు. నిత్యం టిప్పర్ ల్లో అక్రమంగా రాత్రి మట్టి వస్తున్నా, అడ్డుకునే వారే లేకుండా పోయింది.ఇప్పటికైనా గుట్ట నుంచి మట్టిని తీయకుండ చర్యలు తీసుకొని, సహజ వనరులు కాపాడేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు వరలక్ష్మి, తహసీల్దార్ కోనరావుపేట

ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటాం. ఇటుక తయారీ కోసం మట్టి తీసేందుకు తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. అలాంటి ఏమైనా ఉంటే విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

## వైకల్యం అడ్డుగా ఉందని

(మొదటి పేజీ తరువాయి..)

త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు మంచిర్యాల జిల్లాకు చెందిన మల్లేశం,పోశవ్వ దంపతులు ఉపాధి కోసం వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు.వారికి అంగవైకల్యం ఉన్న ఇద్దరు పిల్లలు ఉన్నారు.కూలి పని చేసుకునే మల్లేశం కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.శనివారం రాత్రి కూతురు అచేతనంగా పడి ఉండటం కొడుకు కొన ఊపిరి తో వుండటం గమనించి తల్లి పోశవ్వ కేకలు వేయడంతో మల్లేశం పరారయ్యాడు.ఇద్దరిని ఆసుపత్రికి తరలించగా బాలిక మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోశవ్వ సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఛత్తీస్‌ఘడ్ సుకుమా జిల్లాలో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ప్రభుత్వాల ముందు లొంగిపోయిన విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం ఛత్తీస్‌ఘడ్ సుకుమా జిల్లా పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు జెజ్జి, చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమల్‌పాడ్ అటవీ ప్రాంతంలో జిల్లా రిజర్వుడ్ భద్రతా బలగాలకు నక్సలైట్లకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు దళ కమాండర్స్‌తో పాటు ముగ్గురు మరణించినట్లు సుకుమా జిల్లా పోలీస్ సూపరిండెంట్ కిరణ్ చవాన్ ఆదివారం సాయంత్రం విలేకరులకు వెల్లడించారు. మృతి చెందిన వారిలో మద్వీదేవా అలియాస్ జెనివి లిథియా కమాండర్ తో పాటు మరో మావోయిస్టు మహిళా కొంత ఏరియా కమిటీ దళ కమాండర్ పోడియం గంగి ఇద్దరి దళ కమాండర్ లు మృతి చెందగా మరో మహిళ నక్సలైట్ కిస్తారాం ఏరియా కమిటి దళ సభ్యురాలు సోడి గంగి మృతి చెందినట్లు ఎస్పి కిరణ్ చవాన్ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టు ఒక్కొక్కరిపై 5 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మృతి చెందిన మావోయిస్టుల నుండి కిట్ బ్యాగ్‌లు, 303 రైఫిల్స్, బిజిఎల్ లాంఛర్లు, ఇతర ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

**ఇప్పటికైనా లొంగిపోండి...బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజన్...**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దండకారణ్యంలో మిగిలిపోయిన మావోయిస్టులు ఇప్పటికైనా ఆయుధాలతో వచ్చి ప్రభుత్వానికి లొంగిపోతే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, ఆయుధాలు దించి లొంగిపోవాలని బస్తర్ రేంజ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజన్ మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్ లోని బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం చివరి దశలో ఉందని, ఆ ఉన్న కొద్దిమంది అయిన ప్రభుత్వానికి లొంగిపోతే ప్రాణాలు దక్కుతాయని, హింసను విడిచిపెడితే పునరావాసం కల్పిస్తామని సుందర్‌రాజన్ విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్ లో మావోయిస్టులకు లొంగుబాటు తప్ప మరోమార్గం లేదని, బస్తర్ లో భీభత్సం సృష్టించడం, గందరగోళం వ్యాప్తి చేయడం మావోయిస్టులతో కాదని ఐజి స్పష్టం చేశారు. బస్తర్ దండకారణ్యంలో మిగిలిన నక్సలైట్ల స్థావరాలను పోలీసులు, భద్రతా దళాలు ఉమ్మడిగా గుర్తించాయని, కలిసికట్టుగా నిర్మూలిస్తారని ఐజి వెల్లడించారు. 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు బస్తర్ రేంజ్ లో మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యులు డికెఎస్‌జడ్‌సి సభ్యులు, పిఎల్‌జిఎ క్యాడర్లతో సహా మొత్తం 233 మంది మావోయిస్టులు మరణించారని ఐజి సుందర్‌రాజన్ వెల్లడించారు. బస్తర్ దండకారణ్యంలో డిఆర్‌జి బలగాలు, బస్తర్ ఫైటర్స్, సిఆర్‌పిఎఫ్ భద్రతా దళాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయని, కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో నిర్మూలన జరుగుతుందని ఐజి సుందర్ రాజన్ మీడియాకు వెల్లడించారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు కృషి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు

### కాటారంలో అంతర్గత సీసీ రోడ్ల పనులు ప్రారంభం

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగూడెంలో సీఆర్ఆర్ నిధుల ద్వారా 10 లక్షలతో సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ కోట రాజబాపు



మాట్లాడుతూ.. నిధులను కేటాయించినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలియజేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో అంతర్గత రోడ్లు పూర్తి చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఏఎంసీ వైస్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, చీమల రాజు, జాడి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బొడ్డు రాజశేఖర్, దొంగిరి రవి, దొంగిరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రంథాలయ చైర్మన్

మహదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల కేంద్రంలోని గంగపుత్ర వీధిలో సెతారాశి సుధారాణి రాజబాబు ప్రథమ పుత్రిక స్పందన శ్రీనివాస్ వివాహానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నట్కు అశోక్, ఆర్.ఎం.పి సంఘం మండల అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతపై ఆగ్రహం

## నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు

## రామగుండం మున్సిపల్

## అధికారుల చర్యలపై దళిత సంఘాల ఆందోళన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేయడం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేందుకు అధికారులు కుట్రపూరితంగా కుల వివక్షతతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆదివారం నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు అందజేశారు.

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి

ఎన్‌టిపిసి కి వచ్చిన కిషోర్ మక్వనకు ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవకుశ కుమార్‌లకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేయడానికి పాలకులు, అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### అంబేద్కర్ భవన స్థలంపై కూడా కబ్జా యత్నం

సింగరేణి యాజమాన్యం అధికారికంగా అలాట్మెంట్ చేసిన అంబేద్కర్ భవన స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కమిషన్ చైర్మన్‌కు



సమర్పించిన వినతి పత్రంలో తెలిపారు. దళితులకు దేవుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట ఉన్న విగ్రహాలను తొలగించడం, భవన స్థలాన్ని ఆక్రమించాలనే ప్రయత్నం కుల వివక్షతకు నిదర్శనమని ఆరోపించారు.

### విగ్రహాలను కాపాడాలని విజ్ఞప్తి.

బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించకుండా కాపాడి, వివక్షతతో వ్యవహరిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి" అని దళిత సంఘాలు నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కోరాయి.

### కమిషన్‌ను కలిసిన నాయకులు

ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బూడిద రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, అంతర్గామ మండల అధ్యక్షుడు ఇండిపెల్లి రవీంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జనగామ శంకర్ తదితరులు ఉన్నారు...

## ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాత వార్త:





పాతికేళ్ల పాటు గోదావరిఖని ప్రెస్ క్లబ్ సేవలందించి అనారోగ్య కారణాల వలన చనిపోయిన దస్తగిరి కుటుంబానికి టీబీజీకేస్ నుంచి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు.టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి దస్తగిరి కుమారుడు సమీర్ కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కార్యక్రమంలో అందజేశారు.దస్తగిరి సేవలను గుర్తుచేసి, మరణం బాధాకరమేని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురెయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, వాసార్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టులో భారీ ప్రవాహాలు

### ప్రవాహానికి అనుగుణంగా గేట్లు ఎత్తిన అధికారం

గోదావరి ఖని, ప్రభాత వార్త:



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద నీరు చేరిక కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి జలస్థాయి 148.00 మీటర్ల వద్ద స్థిరంగా నమోదైంది. పూర్తిస్థాయి సామర్థ్యమైన 20.1754 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిండింది.ప్రాజెక్టులోకి మొత్తం 8894 క్యూసెక్కుల వరద జలాలు చేరుతున్నాయి. ఇందులో ఎస్ఆర్ఎస్‌పి, కడ్డెం ద్వారా ప్రవాహం లేకపోగా, మొత్తం నీరు క్యాచ్‌మెంట్ ప్రవాహంగానే నమోదైంది.ఇన్‌ఫ్లో మేరకు అవుట్‌ఫ్లోను కూడా 8894 క్యూసెక్కులకు పెంచారు.ప్రస్తుతం 62 గేట్లలో 3 గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నట్టు యంత్రాంగం వెల్లడించింది.పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు...

## మాజీ సర్పంచ్ కూతురికి నూతన వస్త్రాలంకరణ

శుభకార్యానికి ప్రముఖుల రద్దీ... ఆశీర్వచనాలతో సందడి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యానాగరాజు కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం వారి నివాసంలో అత్యంత సాంప్రదాయబద్ధంగా జరిగింది.పూజా కార్యక్రమాల అనంతరం చిన్నారికి సాంప్రదాయ పట్టువస్త్రాలను అలంకరించగా, చూసిన వారందరూ మెచ్చుకున్నారు. కుటుంబ సభ్యులు, పెద్దలు చిన్నారికి ఆయురారోగ్యాలు, శుభాభివృద్ధి కలగాలని ఆశీర్వదించారు.ఈ శుభకార్యానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామాభివృద్ధికి మాజీ సర్పంచ్ కుటుంబం చేసిన కృషిని పలువురు నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులు విలాసాగరపు శ్రీనివాస్, పూసాల రవి చిన్నారికి ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. చదువులో, జీవనంలో ఎల్లప్పుడూ వెలుగొందాలని వారు ఆకాంక్షి ంచారు. తమ శుభాకాంక్షలను వ్యక్తపరిచిన వారు కుటుంబం అందించిన ఆతిథ్యాన్ని మెచ్చుకున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్ష పడుతుందని ఉరివేసుకున్న యువకుడు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న ఒక యువకుడు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకగా శిక్ష పడుతుందని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు చొప్పదండి పట్టణానికి చెందిన సూర విజయ్ ఈ నెల 14న డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకగా పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేశారు శనివారం రోజు శిక్ష పడుతుంది ఏమోనని భయంతో ఇంట్లో ఉన్న చీరతో ఉరివేసుకున్నట్లు తెలిపారు మృతునికి ముగ్గురు కూతుర్లు ఉన్నట్లు తెలిపారు మృతుని తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## నేరాలు-దారుణాలు

### మహిళ మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదివారం పాము కాటుతో మహిళా మృతి చెందింది వివరాలు ఇలా ఉన్నాయి . కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సుదాటి రమ (50.). తన వ్యవసాయ పొలం కోయడానికి పొలం వద్దకు వెళ్ళింది. వరి పొలాన్ని హార్వెస్టర్ కోయగా మిగిలిన వరిని కొడవలితో కోస్తుండగా వరిలో ఉన్న పాము కు కొడవలి తగిలి రమను. కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలోనే మృతి చెందింది. మృతురాలుకు భర్త సత్యనారాయణ రావు, కుమారుడు కరుణాకర్ రావులు ఉన్నారు.

### కారు ఢీకొని వ్యక్తి మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త

మండలంలోని చిన్నకల్వల గ్రామానికి చెందిన సిపెల్లి రాజేశం ఆదివారం తన ఇంట్లోని చెత్తను రోడ్డు ప్రక్కన ఉన్న డంపింగ్ డబ్బాలో వేసి రోడ్డు దాటుతున్న క్రమంలో కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు వెళుతున్న కారు అతివేగంతో వచ్చి రాజేశం వ్యక్తిని ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శ్రావణ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

### మానేరు వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

తంగళ్ళపల్లి ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మానేరు నదిలో ఆదివారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. మానేరు నదిలో చేపలు పట్టేందుకు వెళ్లిన జాలర్లకు మృతదేహం కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తుతెలియని మగ మృతదేహంగా గుర్తించారు.సుమారు మూడు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని,అతని వయసు 40 నుండి 50 సంవత్సరాలు ఉంటాడని ఎత్తు 5.3 అడుగులు, బూడిద రంగు పాయింటు, మెరున్ కలర్ జర్ కిన్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

### తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

చందుర్తి నవంబర్ 16 ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగా పూర్ గ్రామానికి చెందిన పల్లి రవి గౌడ్ (52) అనే గీతా కార్మికుడు ఆదివారం ప్రమాదవశత్తు తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల య్యాయి,రవి వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి జీవనోపాధి పొందుతున్నాడు, రోజులగానే ఉదయం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాల య్యాయి, గాయపడ్డ రవిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు.

### విద్యుత్ షాక్ తో రైతు మృతి

చందుర్తి నవంబర్ 16 ప్రభాతవార్త



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అంబిరి లింగం 65 అనే రైతు ఆదివారం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. లింగం కుమారుడు అంబిరీ పూర్ణ చందర్ తెలి పిన వివరాల ప్రకారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గర వెళ్లిన లింగం ఇంటికి తిరిగి రాకపోవడంతో .పొలం వద్దకు వెళ్లి చూడగా, మోటార్ స్టార్టర్ బాక్స్ వద్ద విద్యుత్ షాక్ తగిలి పడి ఉండడం గమనిం చాను. పక్కనే ఉన్న రైతుల సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రి తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు

# క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పునాది

కోరుట్ల, ప్రభాతవార్త :





క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి శారీర దారుఢ్యానికి క్రమశిక్షణకు పునాది లాంటివని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు అన్నారు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అండర్ 18 ఖోఖో టోర్నమెంట్, సెలక్షన్స్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్, నాయకులు కృష్ణారావులు మాట్లాడుతూటీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, ఓర్పు, పట్టుదల వంటి విలువలు క్రీడల ద్వారానే నేర్చుకుంటారని తెలిపారు. ఖోఖో వంటి భారతీయ క్రీడలకు యువతలో పెరుగుతున్న ఆదరణ ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి తనవంతు ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రతిభను చూపించడానికి వచ్చి పోటీ పడ్డ ఆటగాళ్లను అభినందిస్తూ, ఎంపికలలో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజమ్, క్రీడా నిర్వాహకులు స్థానిక మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, అన్నం అనిల్, వాసం అజయ్, పలువురు పిఈటిలు, పలు కళాశాలల నిర్వాహ కులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బీహార్ లో బీజేపీ భారీ విజయం సాధించడం పట్ల సంబరాలు

కథలాపూర్, ప్రభాతవార్త :



బీహార్ రాష్ట్రంలో బీజేపీ విజయం డంక మోగించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ బీహార్లో బీజేపీ కీ విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తున్న తరుణంలో బీహార్ ప్రజలు బీజేపీ నీ గెలిపించుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో భారత్ మొత్తం కాషాయమయం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాందారి శ్రీనివాస్, నరెడ్ల రవి, ఆరే శివ, యాటకర్ల అశోక్, బండ అంజయ్య,నారాయణ,ప్రణీత్, సునీల్ ప్రసాద్, కిషోర్, కమలాకర్, తిరుపతి, రాము, రాజేష్, భూమేష్, సాయిరెడ్డి, జెలందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో సిపిఐ ప్రచార జాత

### సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కోరుట్ల, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల సంక్షేమ హక్కుల కోసం నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీయని, అనేక సమస్యలు పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ ప్రచార జాత కోరుట్ల డివిజన్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కమ్యూనిస్టు పార్టీ నేతలకు ప్రచార జాతకు కోరుట్ల పట్టణ కార్మికులు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి వచ్చే నెల డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేస్తున్న తరుణం లో దేశ వ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుందన్నారు. జగిత్యాల జిల్లా లోని ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల కు ప్రచార నిమిత్తం జాత చేరు కుందన్నారు. తమ సమాజ నిర్మాణం కొరకు వర్గ దోపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడి విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక కర్షక ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. డిసెంబర్ 26న శత జయంతి ఉత్సవాలు ముగింపు సభ ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నా



మని, ఆ సభకు వేలాదిమంది ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు మారుపాక అనిల్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె నరసింహ, ప్రజానాట్యమండలి కళాకారులు జగిత్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుతారి రాములు, ఎండి ముక్రం, రాధా, రామిల్ల రాంబాబు, ఎండి సమీర్, రమేష్, సిపిఎం నాయకులు శంకర్, రమేష్,చింత భూమేశ్వర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో జువ్వాడి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని 32 వ వార్డులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అధికారులతో కలసి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, అన్నం అనిల్, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్జేయు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కోరుట్ల, ప్రభాతవార్త :** జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆదేశాలతో టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ఆకుల హనుమాండ్లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించి పాత్రికేయుల సమస్యలపై పోరాడడం జరిగిందని అన్నారు. తమ పార్టీ పక్షాన రానున్న కాలంలో జర్నలిస్టులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అనేక రాయితీలు కల్పించడం జరుగుతుందని , ప్రభుత్వ ఆదరణ లేక జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని వ్యవస్థ పై పూర్తి పరిజ్ఞానం ఉన్న తీన్మార్ మల్లన్న జర్నలిస్టులకు న్యాయం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మెన శ్రీహరి, జెంజరి గంగాధర్, గట్ల శ్రీనివాస్, పలు సంఘాల నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, నల్ల శ్యాం, ఎస్ రాజయ్య, గజ్జెల రాజు, సుంకర పల్లి అశోక్, బ్లడ్ బ్యాంకు మెడికల్ అధికారి డాక్టర్ గీతిక, టెక్నికల్ స్టాఫ్ సి హెచ్ రాజేందర్, వేణుగోపాల్, నర్సింగ్ అధికారులు ఈ.దివ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రంగాపూర్‌లో ఘనంగా తులసి దామోదర స్వామి కళ్యాణ మహోత్సవం



**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలం రంగాపూర్ గ్రామంలో మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజ గౌడ్ ఆధ్వర్యంలో తులసి దామోదర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అర్చకుల పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఉమ్మడి మేడిపల్లి మండలంలోని భక్తులు భారీగా తరలి వచ్చారు. అనంతరం నిర్వహించిన వనభోజనాల్లో ఆది శ్రీనివాస్ భక్తులతో కలిసి భోజనం చేసి, ప్రజల క్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు కురవాలని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, భీమారం, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ సర్పంచులు ఉత్కం శంకర్ గౌడ్, అంగడి ఆనంద్, శ్రీపతి దామోదర్, రావు శ్రీనివాసరావు, అజాం, మారుతీగౌడ్, పుల్లూరి దేవయ్య, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన సరస్వతి శిశు మందిర్ విద్యార్థి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థి గంద్ర నరహరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రబంధకారి నీలి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నరహరి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరచాడని, జిల్లాస్థాయి అండర్ 14 విభాగంలో గంగాధర్, నరేందర్,భువన్ తేజ్, జతిన్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థి నరహరిని పాఠశాల ప్రబంధకారి, సమితి సభ్యులు తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి సన్మానించారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమలాపురి రాజేశ్వర్ రావు తల్లి నర్సు బాయ్ దశదిన కర్మకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల వివిధ కారణాలతో మరణించిన చల్ పూరి గణేష్, ఏద్దే కొమురయ్య, నల్ల బుచ్చక్క కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, గుడ్డెలుగుల పల్లె బిఆర్ఎస్ గ్రామ పార్టీఅధ్యక్షులు మంద ఈశ్వరయ్య, ముద్దునూరు మాజీ సర్పంచ్ రేపురి సురేందర్ రెడ్డి, దుగ్గొండి మండల బిఆర్ఎస్ యూత్ ఉపధ్యక్షులు మేకల రాజ్ కుమార్యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్కు కొమురయ్య( 85) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకొని కొమురయ్య మృతి పట్ల విచార వ్యక్తం చేసి మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్నతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కొమురయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేసి పరామర్శించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిపీసీసీ సభ్యులు

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల మమతరవి దంపతుల కుమారుడు సాయిగణేష్ రమ్య దంపతుల వివాహ మహోత్సవం ఆదివారం నెక్కొండ రోడ్డులోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగగా వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక జీవనానికి భగవద్గీత బోధనలు ఎంతో మేలు

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త

భగవద్గీత బోధనలు ప్రపంచ మానవాళి ఆధ్యాత్మిక జీవనానికి ఎంతో మేలు చేస్తాయని త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. ఆదివారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి



అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి గారు,రజిత, విజయ లలిత, సుమలత ,సుష్మ, హేమలత, ధన్విక్కా రవి, పాపక్క, , వీరస్వామి, నవ్య శ్రీ, స్వరూప ,రేఖ, అనూష హర్ష,ఆర్య వర్ధన్, సంతోష, సుధాకర్, విమల, రామకృష్ణ, కృష్ణ ప్రబోధ, నిరోష, వీరలక్ష్మి శ్రీ, హేమశ్రీ లు పాల్గొన్నారు.

## ఆలయంలో వృద్ధుల భవన నిర్మాణం చేయడం సరికాదు

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం భవనం నిర్మాణం చేయడం సరికాదని బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దేశ్వరాలయంలో వృద్ధుల సంక్షేమ సంఘం కోసం భవన నిర్మాణం చేస్తే అడ్డుకొని తీరుతామన్నారు. ఆలయ నిర్మాణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు. ప్రభుత్వ భూమిలో ప్రజల అనుమతి లేకుండా గ్రామసభ ఏర్పాటు చేయకుండా సంక్షేమ సంఘం ను ఎలా నిర్మిస్తారని అన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం కాకుండా సిద్దేశ్వర ఆలయంలో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తే బాగుంటుందన్నారు. మండలంలోని పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో మంది భక్తులు వస్తున్నారన్నారు. వారి సౌకర్యార్థం ఉండాల్సిన ఆలయంలో ఎలాంటి అనుమతి లేని భవనాలు నిర్మించకూడదన్నారు. కాగా వృద్ధుల సంక్షేమ సంఘానికి తాము వ్యతిరేకం కాదని ఇదే భవనాన్ని మరోచోట నిర్మించడం మంచిదన్నారు.

## విద్యార్థినీలు క్రీడారంగంలో రాణించాలి

నల్లబెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త




విద్యార్థినీలు చదువులతో పాటు క్రీడారంగంలో రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత అన్నారు. ఆదివారం నల్లబెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలను ఒలంపిక్స్ వైపు మళ్లించాలనే ఉద్దేశంతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చేపట్టిన కేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ టాలెంట్ జిల్లాస్థాయి పోటీలలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శంకరయ్య నేతృత్వంలో ట్రయత్లాన్ గర్ల్స్ అండర్ 14 విభాగంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న హారిక (బంగారు పతకం), మహాలక్ష్మి (వెండి పతకం), అక్షిత (కాంస్య పతకం) వరుసగా ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలను కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న అభినందించారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న విజయశ్రీ సయ్యద్ రజాలి

నవంబర్16 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)



63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ వడ్డెర కాలనీలో ఇంద్రమ్మ ఇంటికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి పేదవానికి ఇంద్రమ్మ ఇల్లు అనే వాగ్దానం చేసినట్టుగా ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆకర్షితులయ్యారు, అడగంగానే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న స్థానిక శాసనసభులు, నాయిని.రాజేందర్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్,నదునూరి.కుమార్ స్వామి,రాంసింగ్ ముల్కల.రాజు తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలు మూసివేయాలి

### ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ ;



హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పేద విద్యార్థుల దగ్గర్నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎల్కేజీ యూకేజీకి లక్ష రూపాయల ఫీజులను వసూలు చేస్తు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలి అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఈ విషయంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ వెంటనే స్పందించాలి, లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ఒక ప్రకటనలో తెలియజేశారు.హనుమకొండ నగరంలో నడుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు విద్యా సంస్థలకు కొన్నిటికి గ్రౌండ్ లేదు, షిఫ్టింగ్ పర్మిషన్ లేదు, ఫైర్ సేఫ్టీ లేదు, ఫిట్నెస్ బస్సులు లేవు, సరైన ఫ్యాకల్టీ లేదు, కానీ ఫీజుల పేరుతో పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, లేదంటే హన్మకొండ జిల్లా కేంద్రంలో నగరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మంద శ్రీకాంత్ హెచ్చరించారు.

## అమాత్యుల సహకారంతో జిల్లా అభివృద్ధి : మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవంచనిదే భక్తులు ముందు కదలరని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద 45 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వివరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం భక్తులు సేద తీర్చడానికి అనేక స్థలాలు ఉన్నాయని, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జికి నిధులు సరిపోను పక్షంలో అదనపు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని లోడింగ్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో ఎస్కే షరీఫ్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాట చేసే పార్టీ అని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడిగె సైదులు, మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు గుండాల సత్తయ్య, దేశపోని బాలరాజు, కడగంచి రామలింగయ్య, బాల్ రెడ్డి, బొలుగూరి లింగయ్య, దేవేందర్, అంజయ్య ఉన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం

-- తల్లి, బిడ్డ క్షేమం



**వీణవంక, ప్రభాత వార్త:** రక్త కణాలు తగ్గడంతో వరంగల్ లోని ఆసుపత్రికి వెళుతుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు రావడంతో 108 వాహనంలోనే ప్రసవం చేసిన ఘటన ఆదివారం జరిగిందని సిబ్బంది తెలిపారు. వివరాల మేరకు... మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీతారాం పల్లికి చెందిన చిర్రకుంట మౌనిక (22) కు ప్లేట్‌లెట్స్ తగ్గి అనారోగ్యానికి గురికావడంతో చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి వెళుతున్నారు. అప్పటికే మౌనిక నిండు గర్భిణిగా మొదటి కాన్పు సిద్ధంగా ఉంది. చికిత్స కోసం వెళుతున్న సమయంలోనే మౌనికకు పురిటి నొప్పులు రావడంతో వారి కుటుంబ సభ్యులు 108 కి కాల్ చేసి సహాయమర్థించారు. వీణవంక మండలానికి చెందిన 108 వాహనంకు సమాచారం రావడంతో వారు వెంటనే బాధిత సభ్యులు ఉన్నచోటికి చేరుకొని మౌనికను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోని నొప్పులు తీవ్రమై మౌనిక ప్రసవానికి దారితీసింది. ప్రసవంలో ముందుగా బేబీ యొక్క బటక్స్ అసాధారణంగా బయటికి వచ్చి తల లోపల ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వాహనంలో ఉన్న 108 సిబ్బంది తీవ్రంగా శ్రమించి సిపిఆర్ చేయడంతో పాప ప్రాణంతో ఉందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వివరించారు. 108 వాహనంలో ఉన్న సిబ్బంది ఐలయ్య, శ్రీధర్ లకు మౌనిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో స్పందించి తల్లి బిడ్డలను ప్రాణాపాయం నుంచి కాపాడారని పేర్కొన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన సిబ్బందిని మేనేజర్లు సయ్యద్ ఇమ్రాన్, జనార్దన్ అభినందించారు. పేదల సంక్షేమం కు ఆరోగ్యం కోసం 108 సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

మేడిపల్లి, ప్రభాతవార్త :





మండలంలోని కస్తూర్బా పాఠశాలను జిల్లా విద్యాధికారి రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం, మౌలిక సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అవలంబించాల్సిన విధివిధానాలను సూచించారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయం పెట్టుకోకుండా శ్రద్ధగా చదివి పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ బిర్స ముండా 150 జయంతి సందర్భంగా వాలీబాల్ క్రీడలు ప్రారంభం

మంగపేట నవంబర్16, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని లక్ష్మీనర్సాపురం గ్రామం లో భగవాన్ బీర్స ముండా 150వ జయంతి జిల్లా క్రీడా కన్వీనర్ సొలం సాయిబాబు ఆధ్వర్యంలో క్రీడాలను ముప్పై రెండు జట్లు ఆటకు వచ్చాయి సందర్భంగా గెలుపు ఓటములు సహజం గెలుపు ఒక్క పునాదిగా అనుకోని గెలిచి బహుమతిని పొందే విదంగా ఆటలు ఆడాలి ప్రారంభించిన కుల సంఘాలు ఆదివాసీ ఎమ్మార్పియస్ జిల్లా మండల నాయకులు హాజరై వాలీబాల్ క్రీడాలని ప్రారంభించినరు వర్కింగ్ ప్రసిడెంట్ గుగ్గిళ్ల సురేష్ అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల వెంకటేష్ ములుగు జిల్లా కార్యదర్శి కిరణ్ మై భారత బ్లాక్ ములుగు జిల్లా కన్వీనర్ కొమురం పుల్లారావు తుడుందెబ్బ మండల ప్రధానకార్యదర్శి మద్దెల సమ్మక్క రాజేందర్ ఆదివాసీ గాయని రచయిత ఇట్టి కార్యక్రమం లో క్రీడా జిల్లా కన్వీనర్ సొలం సాయిబాబు పిటిలు కొమరం రవి ఇర్ప శ్రవణ్ కొమరం నిరాజ్ అర్జున్ కొముర౦ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు రెగ్యులర్ డిగ్రీ తరగతులకు హాజరు కావచ్చు

### ప్రిన్సిపాల్ వెంకయ్య.



**మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ గా జరుగుతున్న డిగ్రీ తరగతులకు ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరు కావచ్చని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అంబేద్కర్ అధ్యయన కేంద్రం విద్యార్థులకు సూచించారు. ఆదివారం రోజున కళాశాలలో ఉన్న అంబేద్కర్ అధ్యయన కేంద్రం 046 లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు తరగతుల బోధనా పీరియడ్ లు తక్కువగా ఉన్నాయని, అందువల్ల చదువు పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు రెగ్యులర్ డిగ్రీ తరగతులకు హాజరు కావచ్చని హితవు పలికారు. కళాశాలలో తరగతులు సక్రమంగా నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల అంబేద్కర్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ, ఈ అధ్యయన కేంద్రంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభ అకాడమిక్ కౌన్సిలర్లు కడకుంట్ల దశరథం, గూగులోతు గంగాధర్, కార్యాలయ సిబ్బంది గంగాధర్ , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ టెస్ట్ క్యాంప్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోల్ హనుమాన్ వద్ద ఆదివారం డయాబెటిక్ టెస్ట్ క్యాంపును నిర్వహించారు. ల్యాబ్ సాగర్ సౌజన్యంతో ప్రజలకు డయాబెటిక్ టెస్ట్ క్యాంప్ నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

డి ఇఓ సిద్ధార్థ రెడ్డి, తాహసిల్దార్ గిరిబాబు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** తాసిల్దార్ గిరిబాబు ములుగు డీఈవో సిద్ధార్థ రెడ్డి ఆందోళన చేస్తున్న విద్యార్థుల దగ్గరికి చేరుకొని విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలపై ఎస్ ఓ, కేర్ టేకర్ ఏఎన్లతో మాట్లాడి వారిని హెచ్చరించారు. విద్యార్థుల భద్రత పట్ల హాస్టల్ సిబ్బంది నిరక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం వాటర్ సప్లై ఎలక్ట్రిసిటీ తదితర సమస్యలపై త్వరలోనే పరిష్కరిస్తామని డిఇఓ తహసిల్దార్ హామీ ఇచ్చారు. విద్యార్థులు ఆరోగ్య సమస్యల కోసం వైద్య చికిత్స పొందడానికి అవసరమైన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేపిస్తామని తెలిపారు. హాస్టల్ లో ఉంటున్న విద్యార్థినిలకు పనుల సక్రమంగా నిర్వహించనట్లయితే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోతుల నివారణకు చర్యలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

విచ్చలవిడిగా ఇండ్లపై విహరిస్తున్న కోతుల నివారణకు చర్యలు ప్రారంభమయ్యాయి. గంభీరావుపేట మండల కేంద్రంలో రెండు రోజులుగా కోతులు పట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని చిగురుమామిడి గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామంలోని కోతులు పట్టే కార్యక్రమం చేస్తున్నారు. గత కొంతకాలంగా మండల కేంద్రంలో విచ్చలవిడిగా కోతులు జనవాసాల మధ్య తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కోతుల దాడుల్లో పలువురికి గాయాలైన సంఘటనలు లేకపోలేదు. గ్రామంలో కోతులు నివారించే లక్ష్యంగా పట్టణ అభివృద్ధి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కోతులు పట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ఒక్కొక్క ఇంటికి రూ.300



వసూలు చేసి కోతులు పట్టే వారికి ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రెండు రోజులుగా గ్రామంలో దాదాపు 90 కోతులు వరకు పట్టి బోనులో బంధించారు. పట్టిన కోతులను 100 కిలోమీటర్ల దూరంలో విడిచి పెడుతున్నారు. గ్రామంలోని కోతులను నివారణకు తీసుకుంటున్న చర్యలపై




## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా రామస్వామి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ఎలుక రామస్వామి ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.మండలములోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన రామస్వామి గతములో పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం నియామక పత్రాన్ని అందజేశామన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రామస్వామి పేర్కొన్నారు.

## పటేల్ జయంతి వార్షిక ఉత్సవాలు విజయవంతం చేయాలి

-- గంగాడి కృష్ణారెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



ఈనెల 17వ తేది సోమవారం హుజురాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వార్షిక ఉత్సవాల్లో భాగంగా యూనిటీ మార్చ్ ప్రోగ్రామ్ లను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనం జరుగుతుందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యచరణ పై కరీంనగర్ ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశనం చేస్తారని అన్నారు. రెండేళ్లుగా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన, ఆరు గ్యారంటీల మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి హుజురాబాద్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, రాజు, బత్తిని నరేష్, ఆకుల రాజేందర్, గంగిశెట్టి ప్రభాకర్, నాయకులు యాదిరెడ్డి, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, కొండాల్ రెడ్డి, వినయ్, మహేష్, తిరుపతి రెడ్డి, ప్రభాకర్, గణేష్, తూర్పాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

ఆగమేఘాల మీద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతువేదికలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వడం వెనుక మతలబు ఏమిటని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రశ్నించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీలో మౌలిక వసతులు కల్పించకుండా పట్టాలివ్వడం ఏమిటని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లంతకుంట,పొత్తూరు,కందికట్కూర్,పెద్దలింగాపూర్,ఓబులాపురం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేసి అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు కాకుండా కరీంనగర్ లో ఉన్నటువంటి వారికి, కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లోపనిచేసే వారికి ఇళ్లను కేటాయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ సమగ్రమైన దర్యాప్తు జరిపి ఇల్లంతకుంటలో అర్హులైన ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు చేరుకుపల్లి రాజిరెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎండి.సాదుల్,మల్లెంకి శ్రీనివాస్,కూనబోయిన రఘు,కొమురయ్య,ర్యాగాటి రమేష్,సావనపల్లి అనిల్,ప్రశాంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి,కార్తీక్ అంతగిరి భాస్కర్,శంకర్ పాల్గొన్నారు.

## సంజీవని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం అత్యంత విజయవంతమైంది. ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రారంభమైన ఈ ఫ్రీ హెల్త్ క్యాంప్‌కు సుమారు 300 మందికి పైగా ప్రజలు హాజరై, సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన మందులను సైతం ఉచితంగా పంపిణీ చేశారు. క్యాంపులో పలు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి అనారోగ్య సమస్యలపై తగు సూచనలు, సలహాలు అందించారు. డాక్టర్ ఊడుగుల సురేశ్ (గోల్డ్ మెడలిస్ట్, జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఊడుగుల అనిత (జనరల్ ల్యాపరోస్కోపిక్ సర్జన్), డాక్టర్ ముషం ప్రణీత (గైనకాలజిస్ట్, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, స్త్రీల వైద్య నిపుణులు), డాక్టర్ ముషం సురేశ్ (జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్, ఎముకలు, కీళ్ళ, నరములు, కండరాల ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ కిశోర్ కుమార్ కామిశెట్టి (ఛాతీ వైద్య



నిపుణులు) క్యాంపు విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక నిర్వాహకులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సంజీవని ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది.

## పెద్దమ్మ తల్లి దీవెనలతో సుఖసంతోషాలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి దీవెనలతో కుటుంబాలన్ని సుఖసంతోషాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ పట్టణ శివారులో రంగనాయకుల గుట్ట వద్ద నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద బోనాల పండుగ నిర్వహించగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి అభిషేక పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఆయన్ను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 8 రోజులుగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఇంత గొప్పగా బోనాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. హుజురాబాద్ ప్రాంతం ఆధ్యాత్మికతకు, భక్తి శ్రద్ధలతో విలసిల్లాలని కోరుకున్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానికి తగ్గట్టు ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల మెరుపు దాడి

-- ఏడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత... కేసు నమోదు



*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం కొండపాక నుండి ఐదు, పోతిరెడ్డి పల్లి గ్రామాల మానేరు వాగు నుండి రెండు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా సమాచారం అందుకొన్న వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తన సిబ్బందైన హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్ లు వినీత్, దినేష్ లతో కలిసి మండలంలోని వల్భాపూర్ గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పై ట్రాక్టర్ల యజమానుల పై కేసు నమోదు చేసినట్లు ఆదివారం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు.



## ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు అవగాహన

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ వి. విజయలక్ష్మి విద్యార్థులకు మరియు కౌన్సిలర్స్ కు పలు సూచనలు సలహాలు అందించారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ వాణి (202526) విద్యాసంవత్సరానికి గాను సిలబస్ మరియు కౌన్సిలింగ్ తరగతుల గూర్చి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కౌన్సిలర్స్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూం అందజేయాలి

◆డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో రాజకీయాలు చేయవద్దు
◆అర్హులకు ఇల్లు కేటాయించాలి
◆మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేస్తూ పట్టణ ఓటర్ లిస్ట్ నుండి తొలగించి నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఓటర్ లిస్టులో పేర్లు చేర్చాలని అధికారులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచించా రు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉంది అన్నారుఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి, లే ఔట్ తో ఇల్లు మంజూరు చేసి అందజేశామన్నారుఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు అన్నారుకాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో అని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పథకం తెర పైకి తీసుకు వచ్చారు అన్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇందిరమ్మ లబ్ధదారులు కాకుండా 3500 మంది లబ్ధిదారులను గుర్తించి, ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం ఉన్నారుమౌలిక వసతులు కల్పించకుండా రాజకీయ లబ్ధి కోసం ఇల్లు కేటాయించారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ.14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ.18 కోట్లు కేటాయించారు అన్నారు.మౌలిక వసతుల కల్పన అనంతరం కూడా లబ్ధిదారులు ఇళ్లలో చేరలేదు చేర్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది అన్నారు.జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు.లబ్ధిదారులు ఇళ్లలో చేరకపోవటానికిఇల్లు నిర్మాణ నాణ్యత ప్రమాణాలు లోపించి ఉండాలి..లబ్ధిదారుల అర్హత ప్రశ్నార్థకం అయి ఉండాలి అన్నారు.ఇల్లు లేని వారు సుమారు 50 శాతం ఇళ్ల లో చేరారు అన్నారు.నిర్మాణం పూర్తి చేసి, కేటాయించనీ ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయి అన్నారు.ప్రజాపాలనలో విజ్ఞప్తి..ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు అన్నారు 3500 మందికి కేటాయించిన ఇళ్లలో వెంటనే చేరాలి అన్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లు లేని వారిని గుర్తించి ఇల్లు కేటాయించాలి 3ప్రభుత్వం అద్దెతో పాటు విద్యుత్ రాయితీతో సుమారు 5000 ఆర్థిక లబ్ది పొందుతున్న లబ్ధిదారులు ఇళ్లలో చేరడం లేదు అన్నారు ఇల్లు మంజూరు కానీ వారు ఇప్పటికీ ఇల్లు కావాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు ఎందుకు ఇవ్వడం లేదని మళ్ళీ పడ్డాడు.ఇల్లు లేని నిరుపేదలు జగిత్యాల పట్టణంలో వందల సంఖ్యలో ఉన్నారు అన్నారు ఖాళీ ఉన్న ఇళ్లను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నం చేయడం నిరుపేదల వేదనకు అద్దం పడుతోంది అన్నారు.తాత్కాలికంగా ఉన్న వార్డు ఓటరు లిస్ట్ నుండి తొలగించి, ఇల్లు కేటాయించిన 3500 లబ్ది దారులను వారి ఇళ్ల లోకి తరలించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది ఈ ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని పేర్కొన్నారు240 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు అన్నారు.నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో 3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు ఉన్నారు అన్నారు.జగిత్యాలలో 50 వార్డుల్ ఒక్కో వార్డులో 200 ఓట్లు ఉండే అవకాశం ఉంది.. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో కుట్ర కొనసాగుతుంది ఇది ఎంతవరకు సమంజసం ఉన్నారు.డెడ్లైన్ ఏర్పాటు చేసి, ఇళ్ల లోకి చేరలేని వారి ఇళ్లు నిజంగా ఇల్లు లేని వారికి కేటాయించే అవకాశం ఉంటుంది అన్నారు స్థానికంగా కళ్లకు కట్టినట్లు ఓటు చోరీ కనపడుతుంది అన్నారు.నూకపల్లి డబుల్ బెడ్రూం పథకంఏటీఎం గా మారింది అన్నారు.రాజకీయ నాయకులకు రాజకీయంగా, ఆర్థికంగా ఏటీఎం గా మారింది అన్నారుఓటు చోరీ అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంది అన్నారు.సమాజంలో నిరుపేద వర్గాలు ఎవరైనా ఇళ్ళు కేటాయించాలి అనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించాలి అన్నారు ఇల్లు కేటాయించిన వారు రెండేళ్ల నుండి ఇళ్లలోకి వెళ్ళడం లేదంటే జిల్లా అధికార యంత్రాంగం పై బాధ్యత లేదా...అని ప్రశ్నించారు.ఈ విషయం లేఖ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్తున్న అన్నారు.లబ్ధిదారులు తాత్కాలికంగా ఉంటున్న ఓటు తరలించాలి లేదంటే ఎన్నికల ప్రక్రియను పరిహాసం చేసినట్టు అవుతుంది అన్నారు ఎస్ఆర్ఎస్పి ఆక్రమణకు గురి అవుతున్న భూములు, చెరువులు, కుంటలు బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళినా ను అన్నారు.రాజ్యాంగా నిబంధనలను అనుగుణంగా ప్రభుత్వ భూములు రక్షించేందుకు నావంతు ప్రయత్నం చేస్తున్న అన్నారు జగిత్యాలలో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని పట్టుబట్టి ఇసుక బజార్ ఏర్పాటు చేశానన్నారువినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండాలి.. అని ధరలు తగ్గించాలని కూడా లేఖలు రాశాను అన్నారు అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపు లా మారింది. అన్నారు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారుల పై ఉంది అన్నారు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారుల పై ఉంది అని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుకను అరికట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పొలాస నందయ్య, కొత్త మోహన్ మన్సూర్, దుర్గయ్య రాధా కిషన్ రావు, సురేందర్, ఉప్పల అశోక్, సోమిరెడ్డి రాజేష్, రఘువీర్ గౌడ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# అకాడమిక్ పాఠశాలలో ఘనంగా యు17 స్టేట్ చెస్ టోర్నమెంట్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:




స్థానిక జగిత్యాల పట్టణంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఆఫ్ ఐ) వారిఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర స్థాయి యు17 బాల బాలికల చెస్ సెలెక్షన్ టోర్నమెంట్నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 10 ఉమ్మడి జిల్లాల నుండి100 మంది ప్లేయర్లు, కోచ్లు పాల్గొనడం జరిగింది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5గురు బాలికలు మరియు 5గురు బాలురలను త్వరలో జరగబోయే జాతీయస్థాయి చెస్ టోర్నీకిఎంపిక చేయడం జరిగింది. ఎస్ జి ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించిఈ టోర్నమెంట్ను జిల్లా విద్యాశాఖ అధికారి (డి.ఈ.ఓ) కే.రాము గారు,డి.వై.ఎస్.ఓ డాక్టర్. కే.రవికుమార్ గారు ముఖ్య అతిధులుగా హాజరైప్రారంభించారు. వారు మాట్లాడుతూ చెస్ ఆడడం ద్వారా మానసిఉత్తేజం ద్వారా విద్యార్థులు చదువులోనూ గొప్పగా రాణిస్తారనితెలిపారు. జగిత్యాల జిల్లను క్రీడల పరంగా ముందు వరుసలోనిలపడానికి నిరంతరం సహకరిస్తామని తెలిపారు. ఎస్ జి ఆఫ్ సెక్రటరీచక్రధర్ రావు గారు మాట్లాడుతూ మొదటిసారిగా మన జిల్లాలోపోటీలు జరగడం అభినందనీయమని తెలిపారు.రాష్ట్రస్థాయిఎ ఎచ్ పి ఎస్ పాఠశాల డైరెక్టర్లు నవీన్ రెడ్డి మరియు జీవన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. విజేతలకు గౌరవ డి.ఈ.ఓ, డి.వై.ఎస్.ఓ. గారిచేతుల మీదుగా బహుమతులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులతో పాటు సీనియర్ పి.ఈ.టివిశ్వ ప్రసాద్, రాజమల్లయ్య,శ్రీనివాస్, రిఫరీమట్టయ్య, చీఫ్ ఆర్బిటార్ అనిల్ మరియు జిల్లాకుచెందిన పలువురు పి.ఈ.టి. లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# స్పెషల్ లోక్-అదాలత్‌లో 1861 కేసుల్లో రాజీ

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్పెషల్ లోక్-అదాలత్ ద్వారా సైబర్ మోసాల్లో కోల్పోయిన రూ.20 లక్షల మొత్తం బాధితులకు రీఫండ్ స్పెషల్ లోక్అదాలత్ లో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి మరియు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 1861 కేసులలో ఈనెల 15న జరిగిన లోక అదాలత్ లో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాలో నమోదు అయిన 66 సైబర్ క్రైమ్ కేసుల్లో, బాధితులు కోల్పోయిన మొత్తం రూ.20 లక్షలను తిరిగి పొందేలా రీఫండ్ ప్రక్రియను ఈ స్పెషల్ లోక్-అదాలత్ ద్వారా పూర్తి చేసినట్లు ఎస్పీ గారు తెలిపారు.సైబర్ సేఫ్టీ, బ్యాంకింగ్ కోఆర్డినేషన్, టెక్నికల్ ట్రాకింగ్ మరియు వేగవంతమైన ఫ్రీజింగ్ చర్యల వల్ల ఈ మొత్తాన్ని తిరిగి అందించగలిగామని అన్నారు. స్పెషల్ లోక్-అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మత్తులో వాహనం నడపడం చట్ట విరుద్ధమే కాకుండా, సమాజానికి తీవ్ర ముప్పు. డ్రంకన్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానంతో కఠ్నిన అయిన చర్యలు కొనసాగుతాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని అని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304II ఐపీసీ సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుంన్నారు. జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహిచడం జరుగుతుదని అన్నరు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాు అన్నరు.

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో పెరుక శివాని అనే లబ్ధిదారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు డబుల్ బెడ్ రూమ్ నోచుకోలేదన్నారు. పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న ధ్యా సే ఆ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆ ఇళ్ల గృహప్రవేశాలు పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్,



మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేష్ కొత్త రాజిరెడ్డి, అబ్దుల్ రజాక్, చిరుతల యాదగిరి, గుంటి మల్లేశం, పెంట వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ వార్త

### కాంగ్రెస్ గెలుపుపై ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, పార్టీ నాయకులుగోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు శ్రీగిరి రంగారావు, కంది రవీందర్ రెడ్డి కంది అశోక్ రెడ్డి చిందం కిష్టయ్య సిరిసిల్ల చంద్రయ్య నేరెళ్ల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేది మన ఓటు

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి**

**లక్ష్మీపూర్‌లో ఉచిత ఓటర్ నమోదు**

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేది మన ఓటు ఒక్కటే అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కర చారి, మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత ఓటరు నమోదు కార్యక్రమం బిజెపి మండల మాజీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, రంగు బాస్కరాచారి, మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు విధిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం కాపాడాలంటే ఓటు హక్కుతోనే సాధ్యమని అన్నారు. నిర్వహించిన ఉచిత ఓటర్ నమోదు కార్యక్రమంలో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, ఉప్పు సాయినితీష్ పటేల్, బండారి హరీష్, గుండేటి సంపత్, కూకట్ల చంద్రయ్య, బుమల్ల శ్రీనివాస్, ఎడ్ల నరేష్, రాపాక రంగస్వామి, చంద్రయ్య, ఓదెలు, ఉదయ్, సురేష్, నవీన్, శ్రీనివాస్, అరవింద్ పాల్గొన్నారు

### శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము

**ఘనంగా ప్రారంభమైన జయంతోత్సవము**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల పట్టణంలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామి కళ్యాణ మహోత్సవం మరియు జయంతోత్సవము ఘనంగా ప్రారంభమైన మొదటి రోజు ఆదివారం (భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి ఉ.గం. 5.15 ని.ల కు సుప్రభాత సేవ మరియు ధృవమూర్తులకు అభిషేకములు. ఉ.గం.8. సత్సంగ సభ్యుల చే భజన కార్యక్రమం, ఉ.గం. 1015 ని ల కు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షా బంధనం, పంచగవ్య ప్రాశనం, పల్లకి సేవా, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ, తరువాత సత్సంగ సభ్యులకు చిరు సన్మానం చేయడం జరిగింది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్‌లత, భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, ఎల్ల మెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారాయణ, పెద్ది శ్రీనివాస్, రత్నాకర్, సాయికృష్ణ, మహేందర్, మదన్, ప్రవీణ్, పులి శ్రీధర్, చెన్నూరి శ్రీధర్, తిరుమల శంకర్, రసూల్, జితేందర్, అర్చకులు ప్రణయ్, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### డబ్ల్యూజెఐ సంయుక్త కార్యదర్శిగా సదానంద్

**మానకొండూర్: ప్రభాతవార్త :**



వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ) బిఎంఎస్ అనుబంధ సంఘం కరీంనగర్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా మానకొండూర్ మండలం ఖాదర్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కీసరి సదానంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ సప్తగిరి కాలనీలోని ఓ బంకెట్ హాలులో ఆదివారం డబ్ల్యూజెఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికలో సదానంద్ ను జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు కృషి చేసిన డబ్ల్యూజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి చిట్టుమల్ల మహేందర్, టి. సత్యనారాయణ, యూనియన్ నాయకులకు సదానంద్ కృతజ్ఞతలు తెలిపారు.

### ఇల్లు కూల్చిన కేసులో జేసీబి సీజ్

**నిందితులను, జేసిబిని గుర్తించిన పోలీసులు**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన గుండ చంద్రయ్య నివాస గృహాన్ని దౌర్జన్యంగా కూల్చివేసిన ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. తమ ఇంటిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఇల్లు కూల్చివేసిన జేసిబి డ్రైవర్ ను గుర్తించిన పోలీసులు జేసిబిని స్వాధీన పరచుకొని సీజ్ చేసినట్లుగా తెలిసింది. జేసిబి సాయంతో ఇంటిని కూల్చివేయించిన వారిని కూడా పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. త్వరలోనే కేసుకు సంబంధించిన అన్ని వివరాలతో పాటుగా నిందితుల వివరాలను కూడా బయటపెట్ట బోతున్నట్లు తెలుస్తోంది. ఇల్లు కూల్చివేసిన వారం రోజుల్లోనే పోలీసులు చాకచక్యంతో జేసిబి డ్రైవర్ తో పాటుగా నిందితులను కూడా గుర్తించడం గమనార్హం. పేదోడి ఇంటిని అక్రమంగా కూల్చివేసిన వారిని చట్టపరంగా శిక్షి ంచడంలో పోలీసుల పాత్ర, ప్రయత్నం అభినందనీయమని చిన్న ముల్కనూర్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

### బెల్ట్ షాపులను తొలగించాలంటూ మహిళల ఆందోళన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్‌లో అతిగా మద్యం సేవించిన ఓ వ్యక్తి బెల్ట్ షాప్ వద్దనే మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన వెంకటేశ్వర్లు (60) స్థానిక కూరగాయల మార్కెట్‌లో కూలీగా పని చేస్తూ జీవనం కొనసాగించే వాడు. అతని భార్య, పిల్లలు ఎవరూ లేరు. ప్రతి రోజు బెల్ట్ షాపుకు వచ్చి మద్యం సేవిస్తాడని, ఈ క్రమంలో శనివారం రాత్రంతా అతిగా మద్యం సేవించడంతో ఆదివారం తెల్లవారుజామున బెల్ట్‌షాపు వద్దనే మృతి చెందాడని తెలిపారు. అయితే రాత్రి 12 నుంచి ఉదయం 4 గంటల వరకు బెల్ట్ షాప్ తీసి ఉంచుతున్నారని స్థానిక కాలనీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనిఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన



వ్యక్తం చేశారు. మేము ఉదయం నుంచి పనుల నిమిత్తం బయటకు వెళ్లాంలంటే భయపడాల్సి పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. ఈ గల్లీలో ఎక్కడ చూసి చిత్తుగా మద్యం సేవించి వారే కనబడుతుంటారని, దీంతో తాము బయటకు వెళ్లలేకపోతున్నామని, మద్యం మత్తులో తమ మీదకు వస్తూ, దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అంతేగాకుండా మహిళలు ఉన్నారని చూడకుండా బహిరంగంగానే మూత్ర విసర్జన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు బెల్ట్‌షాపులను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

హుజూరాబాద్ వార్త

# కన్నుల పండుగగా..

## శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవాలు ప్రారంభం

అయ్యప్ప శరణుఘోషతో
మారుమ్రోగిన జమ్మికుంట పట్టణం..









**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు.. హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి 27వ మండల పూజల మహోత్సవాలు ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ సాంప్రదాయం ప్రకారం కన్నుల పండుగగా వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య అశేశంగా తరలివచ్చిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాముల శరణు ఘోషల మధ్య ఆలయ ప్రధాన పూజరి గుడవర్తి శ్రీనివాసశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సరిమిల్లె జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన స్వామివారి సేవలు, దేవత మూర్తులకు విశేష అభిషకంలు, గణపతి పూజ, గణపతి హోమం, కలశపూజల అనంతరం ఆలయంలో 27వ వార్షికోత్సవాల సందర్భంగా అయ్యప్ప స్వాముల శరణుఘోష మధ్య ద్వజరోహణం వైభవంగా నిర్వహించారు. అనంతరం మండపారాదన, 108 కలశాలకు అష్టోత్తర కలశపూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ప్రధాన మూల విగ్రహానికి నవవిధ అభిషేకంలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాబి షేకంలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం ఈ కార్య క్రమానికి జమ్మికుంట పట్టణం లోని ప్రముఖ గురుస్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, సామాల ప్రతాపరెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో బలిహారం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం గత 27 సంవత్సరాలుగా నిత్యపూజలతో లోక కళ్యాణార్థం అధ్యాత్మిక కార్య క్రమాలు చేపట్టడం జరుగు తున్నదని పట్టణ వ్యాపార, వాణిజ్య సహకారంతో పాటు బయటి ప్రాంతాల భక్తుల సహకారం ఆలయ నిర్వాహణకు వెన్నుదన్నుగా నిలుస్తుందని చైర్మన్ జయేందర్ గురుస్వామి వెల్లడించారు. ప్రతి సంవత్సరం మాధిరిగానే ఈ సంవత్సరం అయ్యప్ప స్వాములకు నవంబర్ 16వ తేది నుండి జనవరి 1వ తారీఖు వరకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, భిక్షకు మహాదాతలు, దాతలు మరింత ముందుకు వచ్చి అన్నదాన కార్య క్రమానికి జయేందర్ గురుస్వామి పిలువు నిచ్చారు. ఈ సంవత్సరం మాలధారణ కార్యక్రమం డిసెంబర్ 2వ తేది వరకు అవకాశం ఉన్న స్వాములు దీక్షలు స్వీకిరించే అవకాశం ఉన్నదని అలస్యంగా మాలలు ధరించే వారు మకర జ్యోతి దర్శనం అనంతరం మెట్ల పూజలకు వెళ్లే అవకాశం ఉంటుందని మాలలు ధరించే స్వాములు గురుస్వాముల ఆధ్వర్యంలో ముందకు వచ్చి మాలలు స్వీకరించడానికి సంసిద్ధం కావాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు. ఆలయంలో ప్రతి రోజు 12గంటల నుండి మూడు గంటల వరకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ పూజ కార్యక్రమాలలో అయ్యప్ప గురుస్వాములు ముష్కే వీరరాజు గురుస్వామి, ఓల్లాల దామోదర్ గురూస్వామి, రావుల శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూర్ అశోక్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, రాంపెల్లి ప్రకాష్ గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, అడువాల శ్రీధర్ గురుస్వామి, పసునూటి మురళి గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, బత్తిని సాంబయ్యా గురుస్వామి, వేణాచారి గురుస్వామి, ఎదులాపూరం శ్రీనివాస్ గురుస్వామి, మల్లయ్యా గురుస్వామిలతె పాటు పుల్లూరి ప్రభాకర్‌రావు స్వామి, పోల్నేని రామారావు స్వామి, రేండ్ల మురళిస్వామిలతో పాటు వందలాది మంది మాలలు ధరించిన స్వాములతో పాటు మహిళలు పాల్గొన్నారు.

### శరభ.. శరభ.. అంటూ గాలిలోనే..

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మండలపూజ మహోత్సవాల సందర్భంగా ఆలయంలో పరివార దేవతలకు అష్టదిగ్బంధనం చేసి.. అష్ట దిక్కులకు భలిహారం ఇచ్చే దశలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పూజరి శ్రీ సాయి ఆచార్య బృందం అష్టదిక్కులకు (కుష్మాండంలు) గుమ్మడికాయలు భలిహారం ఇచ్చే సమయంలో శ్రీ వీరభద్ర స్వామిని స్మరిస్తూ సుమారు ఐదు కిలోల పై చిలుకు బరువు ఉండే గుమ్మడి కాయలను గాలిలో ఎగర వేసి ఖడ్గంతో భలిహారం ఇచ్చే కార్యక్రమం అయ్యప్ప స్వాములను.. చూపరులను మంత్ర ముగ్దులను చేసింది. శరభ.. శరభ.. అంటూ అష్టదిక్ పాలకులను దిగ్బందనం చేసింది. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయం పూజరి ప్రేమ్ నారయణ మిశ్రతో పాటు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు హజరైన కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:






కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి దశల వారిగా వారి బ్యాంకు ఖాతాలలో సొమ్ములు జమ అవుతుండడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. అందులో బాగంగానే హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటోవ వార్డు కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో ఆదివారం లబ్దిదారులు గృహప్రవేశం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ హాజరై ఇంటి యజమానులను శాలువాలతో సత్కరించారు. అంతకుముందు ఇంటి యజమానులు ప్రణవ్ నుదుట వీరతిలకం దిద్ది ఇండ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పేదవారి కలలని నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. సొంతింటి కల ప్రతి పేద కుటుంబ జీవిత లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా వారి కలలను నేరవేరుస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి విడుదల వారికి ఇండ్లు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రణవ్ తెలిపారు. సొంతింటి కోసం ఇన్నాళ్లుగా ఎదురుచేసిన పేదవాళ్ల సంతోషం తీరని ఆనందం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదోళ్ల ప్రభుత్వమని, పేద ప్రజల పక్షాన నిలబడేందుకు, వారి అశయాలను నిలబట్టేందుకు ప్రభుత్వం ఉందని ప్రణవ్ అన్నారు. రాబోయే రాజోల్లో హుజురాబాద్ నియోజకవర్గంలని అర్హులైన పేదలందరికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని ప్రణవ్ అన్నారు. ఆయన వెంట హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, సందమల్ల బాబులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక యంత్రాలతో..

# వ్యవసాయం మరింత లాభాసాటి..

ఓడితల ప్రణవ్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో హరితవిప్లవాన్ని మరింత బలోపేతం చేయడానికి వ్యవసాయ రంగంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునిక యంత్రాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణాన్ని సాగు చేసే పద్దతులు శాస్త్రవేత్తలు తీసుకువచ్చారని ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు చల్లడం, డ్రోన్ సహాయంతో స్ప్రే చేయడం వంటి కార్యక్రమాలతో రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ప్రణవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ డ్రోన్ స్ప్రే వలన రైతులకు కల్గే లాభాలు, రైతులు ఏ విధంగా వీటి వాడకం వల్ల ఉపయోగం కల్గుతుందో.. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం తీసుకురావాలని వ్యవసాయ అధికారులకు ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. డ్రోన్ స్ప్రే కార్యాలయ నిర్వాహకుడు రైతులకు అందుబాటులో ఉండి డ్రోన్‌ల ద్వారా అందించే ప్రయోజనాలను వారికి వివరించాలని అన్నారు. ఇలాంటి ఆధునీకర యంత్రాలను రైతాంగానికి మరింత మరింత లాభాసాటిగా ఉండే విధంగా చేయాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్ప సదానందం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, పొనగంటి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్‌రావులతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఏకం కావాలి

**త్యాగాలు కమ్యూనిస్టులవి... భోగాలు మతోన్మాదులవి**

**మతోన్మాద పార్టీలు భోగాలు అనుభవిస్తున్నాయి**

**సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు**







గోదావరిఖని, ప్రభాత వార్త:

ప్రజా స్వామ్యబద్ధ పోరాటాల ద్వారా కార్మిక, ప్రజా హక్కుల సాధన కోసం మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా ర్యాలీ చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు సూచించారు. సిపిఐ వందవ సంవత్సరం ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నగరంలో ఘనంగా జరిగిన బస్ జాతా కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటానికి పిలుపు**

"త్యాగాలు కమ్యూనిస్టులవి... భోగాలు మతోన్మాదులవి" అని నేతలు వ్యాఖ్యానించారు. రాష్ట్ర శతజయంతి బస్ జాతా ఆదివారి నాడు గోదావరిఖని చేరుకోగా, నగరంలోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగానగర్ నుంచి మెయిన్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నేతలకు ఘనంగా పూలదండలు సమర్పించారు. మతోన్మాద పార్టీలు భోగాలు అనుభవిస్తున్నాయి..."దేశంలో మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా లేకపోవడం వల్ల మతోన్మాద పార్టీలు ప్రజా, కార్మిక, కిషన్ హక్కులను గాలికొదిలి భోగాలు అనుభవిస్తున్నాయి. అన్ని వామపక్ష సంఘాలు ఇప్పుడు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది" అని నేతలు హితవు పలికారు. సిపిఐ పార్టీ వందేళ్ల చరిత్రలో ప్రజల కోసం సాగించిన ఉద్యమాలు, ప్రత్యేకించి నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన తెలంగాణ ఉద్యమం, సాయుధ పోరాటాలు, సింగరేణి సమస్యలకు ప్రత్యామ్నాయ పోరాటాలు గురించి గుర్తుచేశారు. వందేళ్లలో నిరంతరం ప్రజా సేవ"భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా, కార్మిక, కిషన్ సమస్యలపై నిరంతరంగా ఉద్యమాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందింది. సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని, భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేక స్థానం ఉందని" నాయకులు పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ముగింపు సభను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాలపై విమర్శలు"కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెడుతూ, హిందుత్వం ఏజెండాను నెరిపించుకుంటూ, నక్సలైట్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి చంపుతున్నారని, ఖనిజ సంపదను కార్పొరేట్ లకు అప్పచెప్పుతున్నారని, ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ అంటూ అరెస్టు చేస్తూ, ఎన్కౌంటర్లు నిర్వహిస్తున్నారని" తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, ప్రజానాట్య మండలి నేతలు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిపిఐ రాష్ట్ర సమితి, నగర కమిటీ, మహిళా నేతలు, ఇతర మిత్రపక్షాలవారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ మరణం ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటు



గోదావరి ఖని, ప్రభాత వార్త:

కరీంనగర్‌లో సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు, టి పి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది నారాయణ సంతాప సభ గోదావరిఖనిలో నిర్వహించారు. ఈ సభలో నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం నివాళులు అర్పించారు. సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రగతిశీల సమాజం కోసం కృషి చేసిన చింతనాపరుణి నారాయణ వ్యక్తిత్వం విశేషం. వర్తమాన భారతదేశ పరిస్థితుల్లో నారాయణ వంటి ఉద్యమకారులు మరణించడం ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. తన ఆయువు చరియంత వరకు విప్లవోద్యమాలు, కార్మిక ఉద్యమాలు, విద్యార్థి ఆందోళనలకు బలమైన మద్దతుగా నిలిచిన నారాయణ నిర్బంధాలు, ఒత్తిడులన్నింటినీ అధిగమించి నమ్మిన సిద్ధాంతాల కోసం నిరంతరం పోరాటం చేశాడు. ఆయన లేని లోటు ప్రతి పోరాటానికి తీరని గాలి సరిగా ఉంది. నారాయణ ఆశయాలను కాపాడుతూ ఉద్యమాలను మరింత ఉత్సాహంతో కొనసాగించాల్సిన అవసరం ఉందని జూపాక పేర్కొన్నారు. ప్రగతిశీల శక్తులు ఆయన మార్గంలో ముందుతిరిగి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభకుసి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, నాయకులు గాజుల సారంగపాణి, ధర్మాజీ నరసయ్య, కలువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అంతా సిద్ధం

**ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అంతా సిద్ధం చేసినట్లు ఎస్‌జిఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. జిల్లాలోని రామగిరి మండలం గల రాణి రుద్రమదేవి స్టేడియంలో ఉన్న సింగరేణి స్విమ్మింగ్ పూల్‌లో 69వ ఎస్‌జిఎఫ్ అండర్14 బాలబాలికల రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను ఈ నెల 17 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు 520 మంది క్రీడాకారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను తెలంగాణ జట్టుకు ఎంపిక చేసి, వచ్చే నెల న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే స్విమ్మింగ్ క్రీడాకారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## మెగా జాబ్ మేళాలో 374 మంది కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మీసింగరేణి యాజమాన్యం ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 374 మంది కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థలోని అన్ని ఏరియాలకు సంబంధించిన ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. మొదట ప్రతి ఏరియా నుంచి ఒక్క ముఖ్య అతిథి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులు, సింగరేణి సిఎండీ ఎన్ బలరాం పత్రాలు అందజేశారు. తదుపరి, మిగతా అర్హులందరికీ జీఎమ్ పర్సనల్ అండ్ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, జీఎమ్ పర్సనల్ ఈఈ అండ్ ఆర్ సి ఏ మురళీధర్ పత్రాలు ఇచ్చారు. రామగుండం 1 ఏరియా వివిధ గనులు శాఖల మాజీ ఉద్యోగుల పిల్లలకు 26 మంది (10 మహిళలు, 16 పురుషులు) కారుణ్య నియామక పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, సింగరేణి సిఎంబీ, డైరెక్టర్లు, కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీ, కార్మిక సంఘ సిబ్బంది, ఇతర అధికారులు, కార్పొరేట్ పర్సనల్ శాఖ జెనరల్ మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఏరియా పర్సనల్ అధికారి, అభ్యర్థులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు అధికారుల జాబితా విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారదర్శక పరిపాలనకు, సేవలకు మరింత వేగం అందించేందుకు కార్పొరేషన్ అధికారులు అన్ని వార్డుల వారీగా ఆదివారం ప్రత్యేక అధికారులను నియమించారు. నగర ప్రజలు తమ ప్రాంతంలోని సమస్యలను నేరుగా వార్డు అధికారులకు తెలియజేసేందుకు నూతనంగా అధికారుల ఫోన్ నంబర్లు కూడా అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థలో 26 వార్డులు ఉన్నాయి. ప్రతి వార్డుకు ప్రత్యేకంగా అధికారుల నియామకంప్రతి వార్డులోని రోడ్లు, డ్రైనేజ్, నీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధం సహా అన్ని మౌలిక సదుపాయాల నిర్వహణ బాధ్యత ఆ వార్డు అధికారులదే. ప్రజలు తమ ప్రాంత బాధ్యతదారుడైన వార్డు అధికారికి నేరుగా ఫోన్ చేయడం ద్వారా సమస్యలను రిపోర్ట్ చేయవచ్చు

**అధికారుల బాధ్యతలు**

ప్రతి వార్డు అధికారి వార్డులో సమస్యలను గుర్తించి, తక్షణ స్పందనతో పరిష్కారం చేయాల్సి ఉంటుంది. ప్రజలు రోడ్డు దెబ్బతిన్నా, వీధిలైట్లు పనిచేయకపోయినా, డ్రైనేజ్‌నీటి సమస్యలు ఉన్నా, స్వయంగా అధికారికి ఫోన్ చేసి మాట్లాడొచ్చు. ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారికి చెప్పి వేగంగా పరిష్కారం పొందాలని కోరింది. ప్రజల వంతు భాగస్వామ్యం పారదర్శక పరిపాలన, ప్రజా భాగస్వామ్యం లక్ష్యంగా, అత్యంత క్లిష్టమైన సమస్యలను కూడా వార్డు అధికారుల సమన్వయంతో వేగంగా పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ కష్టపడుతోంది. "ప్రతి సమస్య పరిష్కారానికి ఆరిక సరిపోయేలా తెలియజేయండి" అంటూ అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఇకపై ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అధికారులు హామీ ఇస్తున్నారు.

# కొలనూరులో పత్రికా దినోత్సవం నిర్వహణ

ఓదెల, ప్రభాతవార్త:

కొలనూరు రైల్వే గేటు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు పత్రికా మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూలకు ఏ సంఘటన జరిగినా దేశంలోనే గాక ప్రపంచంలో ఎక్కడైనా సమాచారాన్ని సేకరించి ప్రజలకు చేరవేసేదే పత్రిక రంగానిది అలాగే అన్యాయాలను బహిర్గతం చేసి నిజాలను ప్రజలకు చేరవేసే శక్తి పత్రిక రంగానిది అని అన్నారు ఈ కార్యక్రమంలో సామ ఢిల్లీ శంకర్, కర్ర లక్ష్మారెడ్డి, జీడుల సారయ్య, సాతూరి రాజేశం, మేర శంకరయ్య, బండారి చంద్రయ్య, గాజుల శివశంకర్, రవి, రాహుల్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నారాయణపూరు నిర్వాసితుల 20ఏళ్ల నిరీక్షణకు తెర

**రూ. 23. 50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**
**ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి**
**హర్షం వ్యక్తం చేస్తున్న నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామస్తులు**

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం మధురనగర్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నిర్వసితులు, నాయకులు గంగాధర మండలం నారాయణపూర్ నిర్వాసితుల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ లో భాగంగా నారాయణపూర్, మంగపేట, చర్లపల్లి(ఎన్ ) గ్రామాలకు చెందిన వారి భూములు, ఇండ్లు ముంపునకు గురైనాయి. గత ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం అంద జేయడంలో నిరక్ష్యం వహించడంతో పరిహారం కోసం నిర్వాసితులు నిరీక్షించ వలసిన. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ నిర్వా సితులకు పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ముంపు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు చేయవల సిందిగా కోరారు. ఫిబ్రవరి మాసంలో ఉత్తంకుమార్ రెడ్డిని స్వయంగా నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చి ఇక్కడి ప్రజల సమస్యను ప్రత్యక్షంగా చూపించారు. దీంతో నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందించడం కోసం ప్రభుత్వం రూ. 23.50 కోట్లు మంజూరు చేసింది. దీంతో నారాయణ పూర్,



మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామాల్లో ముంపు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గంగాధర మండలం మధురానగర్ చౌరసా ్తలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు నారాయణ పూర్, మంగపేట, చర్లపల్లి(ఎన్ ) నిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. తమ సమస్యలను అర్థం చేసుకొని పరిహారం మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణా కర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి,బుర్గు గంగన్న, సాగి అజయ్ రావు,కర్ర విద్యా సాగర్,తోట సంధ్య ,కవిత,బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## కస్తూర్బా, మోడల్ స్కూల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం లోని కస్తూర్బా పాఠశాలతో పాటు నూకపల్లి లో గల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు మల్యాల మండల విద్యాధికారి విజయ సింహారావు తెలిపారు,కస్తూర్బా పాఠశాలలో అసిస్టెంట్ కుక్ నియామకానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు , అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణత ఉండి వంట చేయడంలో అనుభవం కలిగిన వారు ఈనెల 19న సాయంత్రం 5 లోగా తమ దరఖాస్తులను కేజీబీవీ తాటిపల్లి శివారులో గల పాఠశాలలో అందజేయాలని ఆయన తెలిపారు, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9550710367 లో సంప్రదించాలన్నారు, అంతేకాకుండా, నూక పల్లి లో గల మోడల్ స్కూల్లో హాస్టల్లో ఏఎన్ఎం పోస్ట్, హెడ్ కుక్, వాచ్ మెన్ (మహిళ) పోస్టుల భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏఎన్ఎం పోస్టుకు 45 శాతం ఇంటర్మీడియట్ లో, 45 శాతం ఏఎన్ఎం శిక్షణలో ఉత్తీర్ణత, అదనపు అర్హతలైన బిఎస్సీ నర్సింగ్ ట్రైనింగ్ పొందిన వారు అర్హులని, హెడ్ కుక్ , నైట్ వాచ్మెన్ పోస్ట్ నకు కనీసం పదవతరగతి పాసై, ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటున్న దని , ఆసక్తి గలవారు ఈ నెల 19న సాయంత్రం 5 లోపు సంబంధిత మోడల్ స్కూల్లో తమ బయోడేటా దరఖాస్తులు అందజేయాలన్నారు, వివరాలకు సెల్ నెంబర్ 9550710567 లో సంప్రదించాలన్నారు

## ఘనంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు భారీ కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని కాంక్షించారు సామాజిక సేవలో ఆయన అందించిన సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజాలపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి అర్నకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ఆత్మ చైర్మన్ రాజేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయ చందు గౌడ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం నాయకులు గుర్రం రమేష్ గౌడ్ కునమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ చాంద్ పాషా కొత్తూరు శంకర్ బండారి రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## హలో మాల చలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**



రాజ్యాంగం హక్కుల సాధన సభ నవంబర్ 26న జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అధ్యక్షతన హలో మాల చలో డిల్లీ లో నిర్వహించే కార్యక్రమ పోస్టర్ ను చొప్పదండి లో మాలమహానాడు చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జి కునమల్ల చంద్రయ్య ఆవిష్కరించారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులు సనాతధర్మం పేరిట ఎస్సీ,ఎస్టీ,బి సీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ.. జరుపుతున్న దాడులు,హత్యలు,అకృత్యాల పై మాలమహానాడు పోరాటం చేస్తుంద న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ట మనోహర్, ఉపాధ్యక్షుడు కళ్ళెం రాజు,పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్,యూత్ అధ్యక్షుడు కాయిత సాయికృష్ణ,కట్టోకోల లక్ష ్మణ్,బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త,**

తల్లిదండ్రులను కోల్పోయిన అనాధలకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోయిన అక్షయ్ విష్ణు లను ఆయన పరామర్శించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 5000 నగదును అందజేశారు భవిష్యత్తులో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో అన్ని రకాలుగా అండగా నిలుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా



ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ ముద్దం తిరుపతి గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల అవసరాలను గుర్తించాలి

**చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త,**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సి పాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బంది లను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల ము, ముత్తిలింగం, జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా శ్రీలత



**మల్యాల , ప్రభాతవార్త** ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా మహిళా విభాగం ప్రెసిడెంట్, లీగల్ అడ్వైజర్ గా మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తైదల శ్రీలతను నియమించారు, ఈ మేరకు ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఫౌండర్, నేషనల్ ప్రెసిడెంట్ దేవా నంద నాయుడు ఇట్టి నియామకం చేశారు, ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ తో పాటు తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మి ్మర్నాజ కు కృతజ్ఞతలు

## సైనిక్ విద్యార్థికి కాంస్య పథకం




**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థికి కాంస్య పథకం సాధించినట్లు సైనిక్ పాఠశాల ప్రిన్సిపల్ లింగయ్య తెలిపారు ఈ మేరకు జింఖానా గ్రౌండ్స్, హైదరాబాద్ లో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 800 మీటర్ల పరుగు పందెంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థి ఎం. హరీష్ పోటీలలో పాల్గొని కాంశ్య పతకం సాధించారుఈ విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయులు సుమన్ ,విక్రమ్ లను, జె సి ఓ, ఆర్మీ ఇంస్ట్రక్టర్స్ ను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త,ప్రిన్సిపాల్ వి. లింగయ్య, ఎస్ వి పిశ్రీనివాస్ జె విపి ప్రమోద్ రాజు జెవిపిలు అభినందించారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

## ఎస్పీ ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త: మాదక ద్రవ్యాల తో బంగారు భవిష్యత్ నాశనం చేసుకొని, నమ్ముకున్న కుటుంబాన్ని రోడ్డున పడేయవద్దని ఎస్పీ ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం మండలం లోని నిజామాబాద్ గ్రామ పరిధిలో ని చాంద్ నగర్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాలు, డయల్ 100 వినియోగంపై కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా బైక్ నడపడం ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక ప్రాణాలు పోతున్నాయన్నారు. ఇది నేరంగా పరిగణించబడుతుందని, వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు చేయడం జరుగుతుందన్నారు. ఓవర్ స్పీడ్, మొబైల్ ఫోన్ వాడకాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రజలందరు పోలీసులతో సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించగలరని కోరారు. గంజాయి, హషీష్, హెరాయిన్, బ్రౌన్ షుగర్ వంటి మాదక ద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తాయన్నారు. డ్రగ్స్ వినియోగం నేరం మాత్రమే కాకుండా, కుటుంబం, భవిష్యత్తు రెండింటినీ నాశనం



చేస్తుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని లేదా వినియోగిస్తున్నారని గమనించినవారు తక్షణమే డయల్ 100 లేదా 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేయడం ద్వారా వెంటనే పోలీసుల సహాయం పొందవచ్చన్నారు. ఈ నంబర్ ద్వారా బ్లూ కోల్ట్స్ నిర్దేశిత ప్రదేశానికి తక్షణమే చేరుకుంటుందని, గొడవలు, చోరీలు, మహిళలపై వేధింపులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. తప్పుడు సమాచారం ఇవ్వడం, మద్యం మత్తులో 100 డయల్ చేసి పోలీస్ ల సమయాన్ని వృథా చేయడం నేరంగా పరిగణించబడుతుందని, వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

# రైతులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు

## విజయవంతంగా ముగిసిన రైతుల జర్మనీ పర్యటన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: జర్మనీ వ్యవసాయ అధ్యయన పర్యటనలో పాల్గొన్న రాజన్నసిరిసిల్ల జిల్లా రైతులకు మాజీ వేములవాడ ఎమ్మెల్యే, ప్రొఫెసర్ డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు అభినందనలు తెలిపారు. ఆదివారం జర్మనీకి వెళ్లిన రైతులు విజయవంతంగా పర్యటన ముగించుకుని ఇంటి బయలుదేరారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో కీలకంగా మారనున్న సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ అగ్రికల్చర్, లేబర్ షార్టేజ్ సమస్యలపై రైతులకు ఆయన వివరంగా సూచనలు జరిగించారు. కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దుంపటి నాగరాజు, మామిడిపల్లి గ్రామానికి చెందిన మోకిడె శ్రీనివాస్, కాటిపల్లి వేణుగోపాల్ రెడ్డిలను ప్రత్యేకంగా భోజనానికి ఆహ్వానించి, జర్మనీ పర్యటనలో ప్రదర్శించిన ప్రజెంటేషన్లు, ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు, సాంకేతిక ఆలోచనలను ఆయన



ప్రశంసించారు. జర్మనీలోని ప్రఖ్యాత ప్రోనోసర్ కంపెనీ ఎగ్జిబిషన్ లో తెలుగువారు తమ ప్రాక్టికల్స్ను విజయవంతంగా ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్స్ ఎన్జీవో ప్రతినిధులు, రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, తెలంగాణ ప్రభుత్వ అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త: కాటారం మండలం మద్దుల పల్లి ఎల్ జీ గార్డెన్ లో బీర్ల తిరుపతి రెడ్డి పుత్రుడు రాజశేఖర్ రెడ్డి – శ్రీజ రెడ్డి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జక్కు రాకేష్, రామిళ్ళ కిరణ్, తోట జనార్ధన్, ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, బుర్ర లక్ష్మణ్, జక్కు శ్రావణ్, మంతెన చిరంజీవి, బాలరాజు, ఉప్పు సంతోష్, గాజుల విక్రం, కామీడీ ప్రమోద్, దుర్గారావు, అజ్మీర దేవా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రటరీగా కుడుదుల కిష్టయ్య

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త: సూర్యాపేటలో జరిగిన ఐదవ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకు ఎలక్షన్స్ జరిగిన దానిలో తెలంగాణ సర్కిల్ ఆర్గనైజ్ సెక్రెటరీగా కుడుదుల కిష్టయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు కిష్టయ్య రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నా నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తపాల సేవకులలో జరుగుతున్న విషయాలపై కులంకుశంగా చర్చించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ గవర్నమెంట్ పెట్టే చట్టాలు ఇప్పటికీ అమలులో ఉన్నవని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకు న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎన్నో సేవలు చే స్తున్న గ్రామీణ సేవకులకు న్యాయం జరగలేదని, జరిగే వరకు పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలిండియా గ్రామీణ డాగ్ సేవక్ ఆల్ ఇండియా కార్యదర్శి పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అవకాశం ఇచ్చినందుకు తోటి గ్రామీణ సేవకులకు అన్నివేళల్లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు కిష్టయ్య తెలిపారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు లక్ష విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన నిత్యాన్న దాన ట్రస్ట్‌కు కనగర్తికి చెందిన అందె శంకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అందె పరమేశ్వర్ రెడ్డి రూ.1లక్ష విరాళం అంద జేశారు. ఈ మేరకు ఆదివారం ఆలయ పర్యవేక్షకులు సంజీవ రావుకు ఈ విరాళాన్ని అందజేశారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి కోడె మొక్కులు తీర్చుకొని స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వేములవాడ వార్త

## వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష ప్రారంభం

### వందమందికి పైగా అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త





దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి హనుమంత ఆలయమైన అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్షలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాల తో పాటు గణపతి హోమం, గోపూజ కార్యక్రమం నిర్వహించారు, వేద మంత్రాలతో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించి జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ మండల దీక్ష సందర్భంగా సంక్రాంతి వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

## వేములవాడ సరస్వతి శిశు మందిర్‌లో సప్త శక్తి సంఘమ కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



ఆర్ఎస్ఎస్ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ శ్రీ సరస్వతీ విద్యాపీఠం సప్తశక్తి సంఘ కార్యక్రమం నిర్వంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా వచ్చిన అలివేలు మంగ మరియు నోముల లక్ష్మీ సప్తశక్తి సంఘం గురించి, స్త్రీ యొక్క శక్తుల గురించి వివరించారు. మనలో నిక్షిప్తమై ఉన్న విషయాలను బయటకు తేవడానికి శక్తి సంఘం దీని ద్వారా కుటుంబ బాధ్యత, పర్యావరణం, స్వదేశీ స్వబోధ, స్వభాష, స్వదేశీ భావాన్ని పెంపొందించడం మరియు పౌర విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మాతృమూర్తులు , పాఠశాల ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు

## నేడు భీమేశ్వర సదనంలో శివ కారుణ్యం ప్రవచనం

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు సామవేదం షణ్ముఖ శర్మ వారిచే శివ కారుణ్యం ప్రవచన కార్యక్రమం శ్రీ భీమేశ్వర ఆలయం పక్కన గల శ్రీ భీమేశ్వర సదనంలో నిర్వహిస్తారని కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4.30గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. భక్తులచే శ్రీభీమేశ్వర ఆలయంలో సాయంత్రం 6గంటలకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# దివ్యాంగులైన న్యాయవాదుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

## హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో వివిధ న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న దివ్యాంగులైన న్యాయవాదుల సమస్యల సాధన కొరకు కృషి చేస్తానని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని కళ్యాణ్ నగర్ లోని దివ్యాంగుల ఛానల్ జవాబ్ టీవీ కార్యాలయం లో జరిగిన దివ్యాంగులైన న్యాయవాదుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా రాపోలు భాస్కర్ మాట్లాడుతూ రాష్టంలోని వివిధ న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న దివ్యాంగులైన న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తానని, వారి హక్కుల సాధన కోసం వికలాంగుల చట్టం 2016 పక్కాగా అమలు అయ్యేటట్టు న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం చేస్తానని, పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులైన న్యాయవాదులకు అవసరం అయిన ఏఐబిఈ పరీక్షల మెటీరియల్ న్యాయ ప్రవేశం కొరకు న్యాయ ఉద్యోగ పరీక్షల మెటీరియల్ ను ఉచితంగా అందిస్తామన్నారు.అదేవిధంగా దివ్యాంగులైన న్యాయవాదుల వయస్సు, ప్రాక్టీస్ కాల పరిమితితో సంభందం లేకుండా బార్ కౌన్సిల్లో ఎన్రోల్ అయిన ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయల జీవిత భీమా, మెడిక్లయిమ్ ఇవ్వాలని, బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ ఫీజులో కూడా రాయితీ ఇవ్వాలని, అందుకు అవసరం అయిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు.న్యాయ స్థానాల్లోని భవనాల్లో దివ్యాంగు లైన న్యాయవాదులు సక్రమంగా ప్రవేశం కల్పించే విధంగా ర్యాంపుల ఏర్పాటు, వీల్ చైర్స్ ఏర్పాటుతో పాటు హైకోర్టు, జిల్లా కోర్టుల్లో దివ్యాంగులైన న్యాయవాదుల వాహనాల పార్కింగ్ కోసం కోర్టు భవనాలకు సమీపంలోనే



పార్కింగ్ స్థలాలు ఏర్పాటు కోసం రాజేంద్ర నగర్ లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవనంలో కూడా పార్కింగ్ స్థలాల కోసం, వారికి ప్రత్యేక ఛాంబర్ కోసం హైకోర్టు చీఫ్ జస్టిస్ నీ కలిసి వినతిపత్రం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన న్యాయవాదుల పలు సమస్యలను హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ సదస్సు దృష్టికి తీసుకొని రాగా, సదస్సు నిర్వాహకులు దివ్యాంగుల చట్టం 2016 పలు చట్టాల న్యాయ పుస్తకాలు , ప్రభుత్వ జీవో ప్రతులు అందించారు. అనంతరం రాపోలు భాస్కర్ సదస్సుకు హాజరైన దివ్యాంగులైన న్యాయవాదులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోని సదస్సుకు వికలాంగుల నెట్వర్క్ వ్యవ స్థాపకులు, జవాబ్ టీవీ ఛానల్ సిఇఓ నల్గొండ శ్రీనివాసులు,వివిధ జిల్లాలకు చెందిన దివ్యాంగులైన హైకోర్టు న్యాయవాదులు ఎంఏ షకీల్, ఇనుముల సత్యనారాయణ,కె. దేవేందర్, ఏ.ప్రవీణ్ యాదవ్, ఎం. దినేష్ రెడ్డి, వై.శివ యాదవ్,బి. తాయప్ప, జె. మల్లేష్ యాదవ్, ఎన్జిఓ సంస్థ న్యాయవాది ఎన్. దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అనుచరుడికి పోలీసుల అండదండలు

**కేసు ఫైల్ చేసిన అరెస్టుకు ఆలస్యం ఎందుకు.?**

**ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా?**

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




అధికార పార్టీకి చెందిన రంజిత్‌పై క్రైబెండోవర్, రౌడీ షీట్ ఉన్న అతనిపై కేసు నమ్మోదె ఆరు రోజ్కులెన అరెస్టు చేయకపోవడానికి కారణం ఏంటని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మాతాంగి రేవంత్ మహారాజ్ ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేయడమేనన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరిఖనిలోని విఠల్ నగర్‌లో నిబంధన విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపును అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి, మూసివేయించినందుకు కక్షతో ఈ నెల 11న రంజిత్ అనే వ్యక్తి ధర్మ సమాజ్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కనకం గణేష్ మహారాజ్‌పై దాడి చేసి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించాడన్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తానని రౌడీ షీట్, క్రైబెండోవర్ కేసులు ఉన్న రంజిత్ బహిరంగగానే హెచ్చరికలు జారీ చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్య ఆరు రోజులు అవుతున్న ఎమ్మెల్యే అనుచరుడు అయినందుకే పోలీసుల అతడిని అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో అతన్ని అరెస్ట్ చేయకపోతే ధర్మ సమాజ పార్టీ తరపున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి జిల్లా కన్వీనర్ ఆరెపల్లి జెకర్ బాబు మహారాజ్, జిల్లా ప్రచార కమిటీ నాయకులు ఎదుల్ల శంకరయ్య మహారాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు అవునూరి సతీష్ కూమర్ మహారాజ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ మహారాజ్, ఆరెపల్లి లక్ష్మణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన రాజు కుటుంబానికి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సాంత్వన

## బియ్యం అందజేత

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు (35) అనారోగ్యంతో బాధపడి వారం రోజుల క్రితం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంగతి తెలిసిందే. రాజుకు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు, వికలాంగురాలు అయిన తల్లి ఉన్నారు. కార్ డ్రైవర్‌గా పని చేస్తూ ఇందిరమ్మ కాలనీలో అద్దె గదిలో కుటుంబంతో కలిసి జీవిస్తూ వచ్చిన రాజు గత కొన్ని నెలలుగా తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతున్నారని స్థానికులు తెలిపారు.రాజు పరిస్థితిని గమనించిన ఇందిరమ్మ కాలనీ యువకులు సోషల్ మీడియా ద్వారా సమాచారం చేరవేసి, స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా నగదు చందాలు సేకరించి ఆసుపత్రి ఖర్చులకు పంపినట్లు తెలిసింది. అయినప్పటికీ రాజు గత వారం రోజుల క్రితం చికిత్స పొందుతూ మరణించడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి.మృతుని అంత్యక్రియ లకు కాలనీ ప్రజలు చందాలు పోగుచేసి సహకరించగా, రాజు క్రిస్టియన్ మతపరుడు కావడంతో గోదావరిఖని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు అంత్యక్రియలను నిర్వ హించారు. మరణించిన రోజునే సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరఫున రూ. 2,000 నగదు సహాయాన్ని అందజేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.అదే విధంగా సోమవారం జరగనున్న జ్ఞాపకార్థ కూటం కోసం ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సహాయానికి రాజు కుటుంబం, స్థానికులు మడిపెల్లి మల్లేష్ సహా ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్ సత్నామీ, ధనంజయ, పాస్టర్ దుర్గా, సారథి తదితరులు పాల్గొన్నారు..

# మంథని వార్త



## కార్తీక దీపోత్సవాన్ని

# విజయవంతం చేయండి

మంథని రూరల్ ప్రభాతవార్త:



కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నేడు మంథని పట్టణంలో జరిగే కార్తీక దీపోత్సవం,శివ కళ్యాణం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆదివారం కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించే స్థానిక జూనియర్ కళాశాల మైదానాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం నిర్వహించే కార్తిక దీపోత్సవం, శివ కళ్యాణం కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ దీపోత్సవానికి వచ్చే భక్తుల కోసం దీపాలు సైతం తాము అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి చరణ్ (టీంకు), కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, ముస్కుల లోకేందర్ రెడ్డి, కిషన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పెన్షన్ దారులకు కొండ ప్రేమలత రవీందర్ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం మంథని మండలం విలోచవరం గ్రామంలో కొండరవీందర్ దంపతులు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాయం అందించడంలో భాగం కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలోచవరం మాజీ సర్పంచ్ బండ రవి, మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, మీసాల రవి, పుట్ట సంతోష్, కౌటం రాజు, దేవరకొండ మహేందర్, దేవరకొండ గోపాల్, దేవరకొండ ఓదెలు, చెరుకు తోట రవి, జునగరి సుమన్, కార్తీక్, నవీన్, బాపు, జాగేటి బానయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్, ఎరుకల అభిరామ్, తిరుపతి, ప్రభాకర్, శంకర్, పుట్ట రాజయ్య, లక్కాకుల కిట్టయ్య, మినుముల సమ్మయ్య, దేవరకొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని కోర్టుకు ఇన్‌చార్జ్ పీపీగా చెలికల పద్మ

గోదావరిఖని,ప్రభాత వార్త:

గోదావరిఖని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న చెలికల పద్మజకు మరో కీలక బాధ్యత లభించింది. గత కొంతకాలంగా గోదావరిఖని అదనపు జిల్లా కోర్టులో ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన .. ఉత్తర్వులతో మంథని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఇన్‌చార్జ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది.తాజాగా బాధ్యతలు స్వీకరించిన పద్మజ, ప్రభుత్వ తరపున కేసులను వాదించనున్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్, టీపీపీ కార్యదర్శి పెద్దెల్లి ప్రకాశ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త

కార్తీక మాసం, ఆదివారం సెలవు రోజు కావడంతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

# చలో ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

## సీపీఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

ధర్మపురి,ప్రభాతవార్త.

సిపిఐ పార్టీ వందేళ్ల ముగింపు ఉత్సవాల్లో భాగంగా డిసెంబర్ 26న నిర్వహించనున్న చలో ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు.సీపీఐ పార్టీ వందేళ్ల ముగింపు ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 26న చలో ఖమ్మం బహిరంగ సభ సందర్భంగా జోడేఘాట్ లో ప్రారంభమైన ప్రచార జాత ఆదివారం ధర్మపురి పట్టణానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పక్షాన సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తూ ఎన్నో త్యాగాలు చేసిందని అన్నారు. ప్రజా సంఘాలను నిర్మించి వెట్టిచాకిరీ విముక్తి కొరకు ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు. చరిత్రాత్మక సమాచార హక్కు చట్టం,ఉపాధిహామీ



పథకం, అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సీపీఐ పార్టీ చేసిన కృషి మరవలేనిదన్నారు. ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, కలవేన శంకర్,మారుపాక అనిల్ కుమార్,మణికంఠ రెడ్డి, పల్లె నర్సింహ,చెన్న విశ్వనాథం,వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త



కార్తీక మాసం, ఆదివారం సెలవు రోజు కావడంతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

## ప్రపంచ వ్యవసాయ సదస్సులో తెలంగాణ రైతుల ప్రతిభ

### జర్మనీఇండియా ఏంబసీ ప్రశంసలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





డిజిటల్ అగ్రికల్చర్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి జర్మనీకి వచ్చిన రైతులు ప్రపంచ వ్యవసాయ సదస్సులో పాల్గొనడం గొప్ప విషయమని జర్మనీ ఇండియా ఎంబసీ అధికారులు కొనియాడారు. ఆధునిక సాంకేతిక వ్యవసాయం, డేటా ఆధారిత వ్యవసాయ విధానాలు, ఏఐ –సెన్సార్ టెక్నాలజీలు వంటి అంశాలను నేర్చుకునేందుకు, వాటిని తెలంగాణలో అమలు చేయాలనే ఉద్దేశంతో రైతులు ఇక్కడికి రావడం అభినందనీయమన్నారు.తెలంగాణ రైతులు చూపుతున్న నేర్చుకునే ఆసక్తి, సాంకేతికతను స్వీకరించే దృక్పథం, భవిష్యత్ వ్యవసాయానికి దారితీసే కొత్త అవకాశాలను ఇక్కడి అధికారులు విశేషంగా మెచ్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అగ్రి–టెక్ మార్పుల్లో భారత రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ఎంబసీ అభినందించింది. ఈ జర్మనీ సదస్సు లో మండలానికి చెందిన డంపేట నాగరాజు,మోకిడి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో దావత్


**ముగ్గురు విద్యుత్ ఉద్యోగుల సస్పెండ్**

**ప్రతి విద్యుత్ శాఖ ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలి**

**జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ గంగారాం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల సర్కిల్ టౌన్ 1 సెక్షన్ కార్యాలయ ఓ ,యం స్టాఫ్ రూమ్ లో శనివారం ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లు ఏ. ప్రభాకర్ , జి. బాలకృష్ణ , వి. రాజశేఖర్ జగిత్యాల విద్యుత్ ఆఫీసులో పార్టీ చేసుకునట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయినందున వెంటనే ఆ ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లను సస్పెండ్ చేయడం జరిగిందని జగిత్యాల డివిజినల్ ఇంజనీర్ గంగారాం ఆదివారం తెలిపారు. పై విషయంపై సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 సర్కిళ్లలోని అన్ని సబ్‌స్టేషన్‌లు, విద్యుత్ సంస్థ కార్యాలయాలు లేదా సంస్థ ప్రాంగణంలో విధులు నిర్వహించే ప్రదేశలలో అనైతిక కార్యకలాపాలు , క్రమశిక్షణా విరుద్ధ చర్యలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షి ంచేది లేదని ఉద్యోగస్తులకు , సిబ్బందికి హెచ్చరిస్తున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు . ఒక వేళా విధులకు సంబంధించి ఏవైనా ఉద్యోగి ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించి అనైతిక చర్యలకు పాల్పడిన పక్షంలో విధుల నుండి తక్షణమే తొలగిస్తామని గట్టిగా హెచ్చరించారు . ఇందుకు సంబంధించి హెచ్ఆర్డి విభాగం నుండి అడ్వైజరీ మెమోను జారీచేసినట్లు తెలియజేశారు . అందరూ విధుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరించి, సంస్థ ప్రతిష్టను కాపాడాలని వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా

# ధర్మపురి వార్త

## అంబేద్కర్‌ను ప్రతి పౌరుడు స్మరించుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రతి పౌరుడు రాజ్యాంగ నిర్మాత డా" బి ఆర్ అంబేద్కర్ నామస్మరణ చేసుకోవాలని గొల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు,న్యాయవాది బొల్లే రాజన్న పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ ఆవుల స్నత్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని అంబేద్కర్ బహుజనుల ఆశాజ్యోతి అని సమాజం లో ఎన్నో అవమానాలను తట్టుకుని నిలబడడం ద్వారా సమాజానికి ప్రేరణగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య,చౌటపల్లి తిరుపతి,శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, తాండ్ర కిరణ్,కోమల్ల జలంధర్, ముదిరాజ్ మండలం అధ్యక్షులు, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్,దావుల రాకేష్,సంగెం కళ్యాణ్, సరసాని అనిల్ రెడ్డి,విజయ్ ఎరవేణి కన్ను,సిరికొండ వెంకటేష్, గడ్డం గంగాధర్,రాజలింగు, జంగిలి ఎల్లయ్య,కొండ్ర చంద్రయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మకు ఎదురు బోనాల సమర్పణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో గ్రామదేవత పోచమ్మ, నల్ల పోచమ్మ కు ఆదివారం గ్రామస్తులు ఘనంగా ఎదురు బోనాలు సమర్పించారు. గత సంవత్సరం గ్రామదేవతలకు బోనాలు సమర్పించగా ఎదురు బోనాలు తీయడం సంప్రదాయంగా వస్తుంది ఈ సందర్భంగా ఆదివారం మహిళలు ఉదయపూర్వం నుండి పెద్ద ఎత్తున బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుచప్పుళ్ళు ,బైండ్ల పూజారుల విన్యాసాలతో ఆలయం వద్దకు తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరినీ చల్లంగా చూడాలని అమ్మవార్లను కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కార్తీక వన బోజనాలు పండుగ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నెరేళ్ల లోని సాంబశివుని గుడి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులుఅయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు , కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు, బోయినపల్లి హరిప్రియ అయిల్నేని శ్రీలత రాధిక సంజయ్ కుమార్ సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు ముప్పాళ్ళ రామచందర్ రావు మరియు సంఘ సభ్యులు సుమారు 400 మంది పాల్గొన్నారు.



# మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు ఎర్ర జెండా పార్టీలన్ని ఏకమవ్వాలి

❖ సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకట రెడ్డి

❖ జిల్లాలో రెండవ రోజు బస్సు జాతా

పెద్దపల్లి, ప్రభాతవార్త:





దేశంలో మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమవ్వాలని, మావోయిస్టులు సైతం కమ్యూనిస్టులతో కలిసి రావాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. సిపిఐ శతవసంతాల సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగనున్న వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ జోడేఘాట్ నుండి ప్రారంభమైన సిపిఐ బస్సు జాతా ఆదివారం పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాలలో కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగిన సభలో చాడ వెంకటరెడ్డి ప్రసంగించారు. మతతత్వ, పెట్టుబడిదారీ బీజేపీని తరిమికొట్టేందుకు వామపక్షాలను బలోపేతం చేయాలని, తద్వారా కేంద్రంలోని ప్రజా వ్యతిరేక బీజేపీకి అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నదని, గడిచిన వందేళ్లలో దేశంలో పేద ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడిన ఘనత సిపిఐదేనని చెప్పారు. దేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చేసిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి నిజాం రాచరిక పాలన నుండి విముక్తి చేసి ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కల్పించిన చరిత్ర సీపీఐకి మాత్రమే ఉందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడా పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తుంటే, బీజేపీకి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఏకం చేసి పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. అలాంటి సీపీఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నదని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాతాలను నిర్వహించడం జరుగుచున్నదని చెప్పారు. ఈ జాతా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర నాయకులు రెహమాన్, లక్ష్మీనారాయణ, జిల్లా సిపిఐ నాయకులు కే కనకరాజ్, గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, తాళ్లపల్లి లక్ష్మణ్, తుడుపునూరి రమేష్, ఆసాల రమ, కడారి సునీల్, ఆరేపల్లి మానస్ కుమార్, కల్లేపల్లి నవీన్, మార్క్సాపూరీ సూర్య, రేణిగుంట్ల ప్రీతం, బాలసాని లెనిన్, కల్లేపల్లి నవీన్, హోసాల రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులను సందర్శించిన జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ బృందం

## భూగర్భ గని పనితీరుని పరిశీలన

గోదావరి ఖని, ప్రభాత వార్త:





ఆర్జీ1 ఏరియాలోని జిడికే11 ఇంక్లైన్ గనిని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్‌పర్సన్ కిషోర్ మక్వాన, సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, లవకుష్ కుమార్, కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ (ఐఏఎస్), హైదరాబాదు ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్ సునీల్ కుమార్, సింగరేణి సంస్థ ఇయం డైరెక్టర్ తిరుమల్ రావు సందర్శించారు. వీరికి ఆర్జీ1 ఏరియా ప్రధాన అధికారి లలిత్ కుమార్ ఘన స్వాగతం తెలిపారు

## ఎస్.సి అసోసియేషన్ సభ్యులతో సమావేశం

గని ప్రాంగణంలోనే జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ప్రతినిధులు ఆర్జీ 1, ఆర్జీ2 ఏరియాలకు చెందిన యస్.సి అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రతినిధులు వివరాలు సేకరించారు.

## భూగర్భ గని పరిశీలన

సమావేశం అనంతరం కమిషన్ బృందం జిడికే11 ఇంక్లైన్ భూగర్భ గనిలో ఛైర్‌కార్ ద్వారా 2వ సీం, 32వ లెవెల్ వరకూ దిగింది. అక్కడ బొగ్గు తవ్వకం విధానం, భూగర్భంలో పనిచేసే కార్మికుల పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లపై జియం లలిత్ కుమార్, ఏజంట్ చిలుక శ్రీనివాస్ వివరణ ఇచ్చారు.....ఈ కార్యక్రమంలో జియం పర్సనల్ అధికారి కవిత నాయుడు, జిడికే11 గని ఏజంట్ చిలుక శ్రీనివాస్, గని మేనేజర్ మరియు సియంఓఐఏ అధ్యక్షుడు బి. మల్లేశం, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, దొంత వెంకటేశ్వర్లు, ఆర్జీ1 ఏరియా యస్.సి లైజన్ అధికారి సంతోష్ కుమార్ (ఆర్జీ 2), బొంకూరు మోహన్ (ఆర్జీ3), ఆరేపల్లి హరీష్ (ఆర్జీ1 యస్.సియస్.టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్), జనగామ నర్సయ్య (ఆర్జీ1 యస్.సి అసోసియేషన్), బి.సి అసోసియేషన్ ఉద్యోగుల ప్రతినిధులు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని నిర్వాహకులకు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం అగ్రహారం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ



అర్చకులు వేదోక్తా ఆశీర్వచనం అందించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతోఉండాలని విప్ వేడుకొన్నారు..

# బేకరీల్లో బేకార్ ఫుడ్...!

■ యదేచ్ఛగా నాణ్యతలేని తినుబండారాల విక్రయాలు

■ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

■ పట్టించుకోని అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథనిలోనీ పలు బేకరీ దుకాణాల్లో బేకార్ ఫుడ్ ను అమాయక ప్రజలకు విక్ర యిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడు తున్నారు. మంథని పట్టణంలోని పలు బేకరీ దుకాణాల్లో కుళ్ళి పోయిన సమోసాలను ఎగ్ పఫ్ లను రోజుల తరబడి అమ్ముడు పోని బ్రెడ్డు కు సంబంధించిన తిను బండారాలను ఫ్రిజ్లో పెట్టి మరి విక్రయాలు చేస్తున్నారు. ఏరోజు తయారుచేసిన సమో సలను అదే రోజు విక్రయిం చాల్సి ఉండగా ఇక్కడ వ్యాపా రులు మిగిలిన సమోసాలను ఎగ్ పఫ్ లను ఇతర తినుబండారాలను ఫ్రిడ్జ్ లో దాచి తిరిగి వాటిని ఓవెన్ లో వేడి చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. కొన్ని బేకరి లో కొనుగోలు చేసిన సమోసాలు పాచి పోయిన వాసన వచ్చినా కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ ను బూజుపట్టిన ఆహార పదార్థాలను బేకరి యజమానులు యదేచ్చగా విక్రయాలు చేస్తున్నారు. వీటిని తిన్న ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. తనిఖీలు చేయక మామూళ్ల తో సరిపెట్టు కుంటున్న అధికారులుమంథని పట్టణంలోని బేకరిల్లో తయారవుతున్న సమోసాలతో పాటు ఇతర తినుబండారాల పైన ఏలాంటి తనిఖీలు గాని నాణ్యత విషయంలో చర్యలు గాని సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్ పట్టించుకోక పోవడంతో మంథని ప్రాంతంలో ఇష్టారాజ్యంగా బేకరీ యజమానులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏరోజు తయారుచేసిన తినుబండారాలను అదే రోజు విక్రయించాల్సి ఉండగా మిగిలిపోయిన వస్తువులను తిరిగి రెండు రోజుల పాటు ఫ్రిజ్లో పెట్టి అమ్మకాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బేకరీ దుకాణాల్లో సరైన వసతులతో పాటు తినుబండారాల తయారీ కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మంథని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఆర్డీఓ

## కొనుగోలు పురోగతి, మిల్లుల సమన్వయంపై పరిశీలన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట, కొడిమ్యాల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డీఓ రఘువరన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జి, కొనుగోలు నిర్వాహ కులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పురోగతిపై సమగ్రంగా వివరాలు సేకరించారు. తేమ శాతం, రైతుల వరుసగా వచ్చే ధాన్యం పరిమాణం, లోడింగ్ పరిస్థితులు, ఆదినుంచి ప్రస్తుతానికి వచ్చిన మొత్తపు నిల్వాలు వంటి అంశాలపై విచారణ జరిపారు. అదనంగా, కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపిణీపై సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకున్నారు. పర్యటనలో ఎపియం మల్లేశం, సీసీ విరాకుమార్, వ్యవసాయ శాఖ విఓఏలు మోనిక, అన్నపూర్ణ, కమిటీ సభ్యులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.